Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:231 | మంగళవారం | జులై 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.231 | Tuesday | 29 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# ఓరి మీ అవినీతి తగలెయ్యా...



వసంత్ నీతి పరుడే...మురళీ గౌడ్ అతి పెద్ద నిజాయితీ పరుడు. . డీసీపీ బోస్ బోలెడు నీతి నిజాయితీ పరుడు... చీఫ్ సిటీ ప్లానర్ చాలా.. చాలా.. చాలా చక్కటి అధికారి...
అయినా ఆ డివిజన్ వాటికివే ప్లాన్స్ వస్తున్నాయి... పై పై అంతస్తులు పై పైకి లేస్తున్నాయి..
43 డివిజన్ నిర్మాణాల తీరే సఫరెటు... ఆ కార్పొరేటర్ కు ఏపాపం తెలియదంట... వసంతేమో రాయబారం చేయనంటున్నాడుట...
మురళి గౌడెమో మన మూట ఉందా లేదా మాత్రమే చూస్తాడట... డీసీపీ బోస్ కయితే ఆదారికుడా తెలియదంట...
ప్లాట్ నెంబర్ 30 కి మాత్రమే షరతులు వర్తిస్తాయి...
ఈ ఏసీబీ అధికారి అంటే అంత భయమా...
ఏ మీ అవినీతి బైట పడుతుందని అతని అవినీతి కి అండగా ఉంటారా...
మీరు మీరు అవినీతి చేసుకోవచ్చు... ఎవరైనా అవినీతి చేస్తే ఆర్భాటం చేస్తారా...
ఇంతకీ అవినీతి పరులేవ రిక్కడ...
43 డివిజన్ లో అక్రమ కట్టడాల కు అడ్డుకట్ట వేసేవారే లేరా ..





**(రామమోహన్ రెడ్డి)**

అందరూ శాఖాహారులయితే వండిన కుండలోని చేపల కూర ఎలా మాయమైనట్టు అన్న చందంగా ఇక్కడ వెలుస్తున్న అక్రమ కట్టడాల వెనుక ఏ అధికారి అవినీతి లేక పోతే ఎలా ఈ నిర్మాణాలు నిర్మిత మవుతున్నాయో ఈ నీతి ఉందని చెప్పుకొనే అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతయినా ఉందని చెప్పాలి.

మిగతా 2లో..



# గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి

**మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం**
**విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం**
**సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం భేటీ**
**ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్**

సింగపూర్:గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు.

మిగతా 2లో..



# వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలసి పనిచేస్తాం

**-మంత్రి నారా లోకేశ్**

సింగపూర్:వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

మిగతా 2లో..



# పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్!

దాచిగామ్: జమ్ము కశ్మీర్‌లో సోమవారం జరిగిన 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గామ్ ఉగ్రదాడితో సంబంధం ఉన్న ముగ్గురు తీవ్రవాదులను భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ విషయాన్ని సైన్యం ధృవీకరించిందని ఆలిండియా రేడియో వెబ్‌సైట్ వెల్లడించింది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. వారి కోసం నెల రోజుల నుంచి భద్రతా బలగాలు గాలిస్తున్నాయి.ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా బలగాలు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయగా, దాచిగామ్ అడవుల్లో రెండు రోజుల క్రితం అనుమానాస్పద కమ్యూనికేషన్లను గుర్తించాయి. స్థానిక సంచార జాతులకు చెందిన వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందించారని భద్రతా బలగాలు తెలిపాయి.
దీంతో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందం ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. స్థావరంలో ఐదు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో లిడ్వాస్ ప్రాంతంలో తొలిసారి ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని 'చినార్ కోర్' (కశ్మీరీ వ్యాలీ మిలిటరీ ఆపరేషన్స్ నిర్వహించే) సామాజిక మాధ్యమ వేదికగా ధ్రువీకరించింది.కాగా, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ పర్వతం ఆధారంగా ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ మహదేవ్ అని పేరు పెట్టారు. ఈ ఎన్‌కౌంటర్ ప్రదేశం జబర్వన్-మహదేవ్ పర్వతాల మధ్య ఉంది. ఈ ఆపరేషన్‌ను జమ్ముకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టాయి. ఆపరేషన్ కొనసాగుతోంది. మృతి చెందిన ముగ్గురు లష్కరే తోయిబాకు చెందిన విదేశీ ఉగ్రవాదులుగా సైన్యం గుర్తించింది.

# వాడీవేడిగా ఆపరేషన్ సిందూర్ పై చర్చ... విపక్షాలపై భగ్గుమన్న రాజ్ నాథ్ సింగ్



న్యూఢిల్లీ : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఆపరేషన్ సిందూర్' పై లోక్‌సభలో విపక్షాలు అడిగిన ప్రశ్నల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంటులో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపక్ష ఎంపీలు ఈ ఆపరేషన్‌లో భారత సైనికులకు జరిగిన నష్టం గురించి, ఎన్ని భారత విమానాలు కూల్చివేతకు గురయ్యాయి అనే దాని గురించి మాత్రమే ప్రశ్నించారని విమర్శించారు. ఇటువంటి ప్రశ్నలు దేశ ప్రజల మనోభావాలను ఏ మాత్రం ప్రతిబింబించవని సింగ్ అన్నారు.రాజ్‌నాథ్ సింగ్ ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గట్టిగా నొక్కి చెప్పారు.

మిగతా 2లో..

# కొత్త ఆలోచనలు, ఆధునికత కలయికే 'అమరావతి'

**ఉత్తమ విధానాలతో ఏపీ భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నాం**
**సింగపూర్ - ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలి**
**ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశం**
**రెండో రోజు సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**2 గంటల పాటు కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలన**
**పర్యావరణహితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు**

సింగపూర్: రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. మిగతా 2లో..

# ఫిడే వరల్డ్ కప్ లో చరిత్ర సృష్టించిన దివ్య దేశ్ ముఖ్... ఫైనల్లో హంపికి నిరాశ



జార్జియాలో జరిగిన ఫిడే చెస్ వరల్డ్ కప్ లో తెలుగుతేజం కోనేరు హంపికి నిరాశ ఎదురైంది. కోనేరు హంపి, దివ్య దేశ్ ముఖ్ మధ్య జరిగిన ఫైనల్లో తొలి రెండు గేములు డ్రాగా ముగియడంతో, విజేతను నిర్ణయించేందుకు టైబ్రేకర్ నిర్వహించారు. టైబ్రేకర్ పోరులో హంపి ఓటమిపాలైంది. మహారాష్ట్రకు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్ ముఖ్ విజేతగా నిలిచింది.

తద్వారా, ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో విజేతగా నిలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఇంటర్నేషనల్ మాస్టర్ గా ఉన్న దివ్య ఈ విజయంతో గ్రాండ్ మాస్టర్ హోదా పొందింది. నేటి టైబ్రేకర్ పోరులో 75వ ఎత్తు అనంతరం కోనేరు హంపి ఓటమిని అంగీకరించింది.

**ఈసారి సాధారణం కంటే 7శాతం ఎక్కువగా వర్షాలు : ఐఎండీ**

2

**విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు టెండర్లకు ఆహ్వానం**


## వాడీవేడిగా ఆపరేషన్ సిందూర్ పై చర్చ...

మొదటిపేజీ తరువాయి

ఈ ఆపరేషన్‌లో ఒక్క భారతీయ సైనికుడికి కూడా హాని జరగలేదని ఆయన స్పష్టం చేశారు. "భారత సైన్యం ఎన్ని శత్రు విమానాలను కూల్చివేసింది? ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయా?" వంటి ప్రశ్నలు విపక్షం ఎందుకు అడగలేదని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఈ వారు ఈ ప్రశ్నలు అడిగితే తమ వద్ద స్పష్టమైన సమాధానాలు ఉన్నాయని అన్నారు.జాతీయ భద్రతపై దృష్టి సారించాలని, సాయుధ దళాల స్థైర్యాన్ని దెబ్బతీయవద్దని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. ఆపరేషన్ విజయం గురించి ఇప్పటికే తెలియజేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు. ప్రతిపక్షం ప్రజా సమస్యలకు సంబంధించిన అర్థవంతమైన, బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగడమే వారి పాత్ర అని సింగ్ అన్నారు.

# సంపాదకీయం

## రష్యా చమురు.. పశ్చిమ దేశాల కుల్లు.. ఇండియా తగ్గలేదు!



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, రష్యాపై పశ్చిమ దేశాలు అనేక ఆంక్షలు విధించాయి. అయితే భారత్ మాత్రం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢమైన వైఖరిని ప్రదర్శిస్తూ, డిస్కౌంట్‌కు లభిస్తున్న రష్యా చమురును నిరభ్యంతరంగా కొనుగోలు చేస్తోంది. ఈ విషయంపై పశ్చిమ దేశాల నుంచి వస్తున్న విమర్శలను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. తాజాగా బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని మరోసారి చాటిచెప్పాయి. బ్రిటన్‌లోని 'టైమ్స్ రేడియో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు వినియోగదారు అని, దేశ అవసరాలలో 80 శాతం చమురును దిగుమతి చేసుకుంటుందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో డిస్కౌంట్‌కు లభిస్తున్న రష్యా చమురును ఎందుకు వదులుకోవాలని ఆయన పశ్చిమ దేశాలను సూటిగా ప్రశ్నించారు. "మేము మా ఆర్థిక వ్యవస్థను స్విచ్ఆఫ్ చేయాలా?" అంటూ ఆయన వేసిన ప్రశ్న, భారతదేశానికి ఆర్థిక స్థిరత్వం ఎంత ముఖ్యమో స్పష్టం చేస్తుంది. దొరైస్వామి తన వ్యాఖ్యల్లో గత చరిత్రను ప్రస్తావించడం గమనార్హం. గతం లో పశ్చిమ దేశాలు భారత్‌కు ఆయుధాలు ఇవ్వకుండా, ప్రత్యర్థి దేశాలకు ఆయుధాలు సరఫరా చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అలాంటి సమయాల్లోనూ మాస్కో మాత్రం భారత్‌తో సత్సంబంధాలను కొనసాగించిందని, ఇప్పుడు అదే విషయాన్ని భారత్ గుర్తుంచుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఇది రష్యా పట్ల భారత్ యొక్క విశ్వసనీయత, దీర్ఘకాలిక సంబంధాలకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. అంతర్జాతీయ సంబంధాలలో గత అనుభవాలు వర్తమాన నిర్ణయాలపై ఎలా ప్రభావం చూపుతాయో ఈ వ్యాఖ్యలు తెలియజేస్తాయి. పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరిపై దొరైస్వామి తీవ్ర విమర్శలు గుప్పించారు. "వారు మాకు సూచనలు ఇస్తున్నారు.. కానీ అదే దేశాలు తమ ప్రయోజనాల కోసం అరుదైన ఖనిజాలు, చమురు, ఇతర వనరులను కొనుగోలు చేస్తూనే ఉన్నాయి. ఇది నిజాయతీగా పరిగణించాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఇది పశ్చిమ దేశాల నైతికతను, వారి మాటలకు, చేతలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఎత్తిచూపే వ్యాఖ్యలు. ఇతరులకు నీతులు చెబుతున్నప్పుడు, తాము చేసే పనులను కూడా స్వీయ పరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ఈ వ్యాఖ్యలు నొక్కిచెబుతున్నాయి. విక్రమ్ దొరైస్వామి వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైంది ఏమిటంటే – భారత్ తన జాతీయ అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎటువంటి రాజీ పడదు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా, దేశ ప్రయోజనాల కోసం సుస్థిరంగా ముందుకు సాగుతున్న దేశంగా భారత్ నిలుస్తోంది. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ యొక్క వైఖరి, కేవలం ఆర్థిక అవసరాలపైనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలలో స్వతంత్రత, గత అనుభవాలు, మరియు నైతిక స్థిరత్వంపై ఆధారపడి ఉందని ఈ విశ్లేషణ తెలియజేస్తుంది. ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న భారత్, తన స్వంత మార్గంలో, తన ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంటుందని ఇది స్పష్టం చేస్తుంది.

## ఓరి మీ అవినీతి తగలెయ్యా...

మొదటిపేజీ తరువాయి

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 43 డివిజన్ లో వెలుస్తున్న అక్రమ కట్టడాలు వెనుక ఉన్న అంతర్యమేమిటో మరి ఆ డివిజన్ కు ప్రాతినిధ్యం వహించే కార్పొరేటర్ కోటిరెడ్డి ,ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వసంత్ టిపిఒ మురళీ గౌడ్ ఆపై ఉన్న డీసీపీ బోస్ ఆపై ఉన్న సిటీ ప్లానర్ సమాధానం చెప్పక తప్పని పరిస్థితి.: ఒక చిన్న వ్యాపారి ప్లాట్ నెంబర్ 30లో నిర్మిస్తున్న షెడ్ కు ముందు అండగా ఉండి ఆ తరువాత వెలుగు చూసిన అవినీతి పై ఆఘమేగాల మీద తమ సచ్చీలత మిరూపించుకునేందుకు షెడ్ రేకులు తొలగించి ఆ నిర్మాణదారుని నిలువునా ముంచి ఆ యజమాని గుండెల్లో బాధ రేపిన పైన చెప్పిన సోకాల్డ్ పెద్ద మనుషులంతా అదే డివిజన్ పోలేరమ్మ గుడి దగ్గర నిర్మితమైన డోర్ నెంబర్ 76-11-8 ప్రక్కన ఉండే బిల్డింగ్ ను ఎందుకు వదిలేస్తున్నట్లు.. అదే డివిజన్ లో ..హెచ్ఐజీ 424 బిల్డింగ్ ను ఎందుకు పట్టించుకోవడం లేదని ఇక్కడే ప్రధాన సమస్య. ఇన్ని నిర్మాణాలు యథేచ్ఛగా నిర్మిత మవుతుంటే ఈ నీతి గల పెద్ద మనుషులు ఎంతో నిజాయితీగా ఉన్నామని ఉత్తుత్తి పలుకులు పలుకుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు ఎందుకు రావనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే ఇక్కడ హెచ్ ఐజి 424 లో చేపట్టే నిర్మాణ దారుడు అవినీతి నిరోధక శాఖ లో పని చేస్తున్నట్లు అందుకే ఆ అక్రమ నిర్మాణం జోలికి వెళ్తే ఈ సో కాల్డ్ మనుషుల అవినీతికి అడ్డుపడే అవకాశం ఉందన్న భావనతో ఇచ్చిన కాడికి పుచ్చుకుని సర్దుబాటు చేసుకొని సైలెంట్ గా ఏమి తెలియనట్లు ఎవరికి వారు ఉన్నట్లు తెలుస్తోంది ఇప్పటికే ఏసీబీ అధికారుల దాడి నుంచి బైట పడి ఆఫీస్ పని వేళల్లో కాకుండా ఆరుగంటల పైబడి ఆఫీస్ కు వచ్చి అమ్యామ్యా చేస్తూ ఉన్నట్లు ఇప్పటికే డీసీపీ బోస్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ అక్రమ నిర్మాణాలను చూస్తుంటే అవన్నీ నిజమేనా అని అనాలా లేదా అన్నది అర్థం కావడం లేదు.ఇప్పటికయిన ఉన్నతాధికారులు ఈ డివిజన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతారో లేదో చూడాలి.

## గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి

మొదటిపేజీ తరువాయి

మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు.

గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.

మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తిఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు.

గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు

## కొత్త ఆలోచనలు, ఆధునికత కలయికే 'అమరావతి'

మొదటిపేజీ తరువాయి

గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రకృతితో మమేకమవుతూ...బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు ధరల్లో ఉండేలా చూడడంతో పాటు.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ మార్చడం ఆకట్టుకుందని చంద్రబాబు అన్నారు. అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులకు సహకరించండి..బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీలో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలసి పనిచేస్తాం

మొదటిపేజీ తరువాయి

సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (NTU), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (SUSS) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. NTUలో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, SUSSలో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ (SMU), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ (SUTD) వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి SMU, SUTDలతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు

సింగపూర్‌లోని స్కిల్స్ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు.ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

## ఈసారి సాధారణం కంటే 7శాతం ఎక్కువగా వర్షాలు : ఐఎండీ

దేశంలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి సాధారణం కంటే 7 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదు అయినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువగా వర్షాలు పడితే, మరికొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని పేర్కొంది. రుతుపవనాలు మొదలైనప్పటి నుంచి దేశంలో 447.8 మి.మీ వర్షం కురిసిందని చెప్పింది. వాస్తవానికి మన దేశంలో సాధారణ వర్షపాతం 418.9 మి.మీ ఉంటుంది.

రాష్ట్రాల వారీగా వర్షపాతం

రాజస్థాన్, లద్దాఖ్, నాగాలాండ్, మణిపూర్, సిక్కింలలో చాలా ఎక్కువగా వర్షాలు పడ్డాయి. సాధారణంగా రాజస్థాన్‌లో 220.4 మి.మీ వర్షపాతం ఉంటుంది. కానీ ఈసారి 92 శాతం అధికంగా 384.7 మి.మీ మేర వర్షపాతం నమోదు అయ్యింది.

సాధారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే లద్ధాఖ్‌లో ఈసారి 10.7 మి.మీకి బదులుగా 30 మి.మీ వర్షపాతం నమోదైంది. అంటే 181 శాతం ఎక్కువ ఇక్కడ వర్షాలు పడ్డాయి.

నాగాలాండ్‌లో 514.5 మి.మీ, మణిపూర్‌లో 557.9 మి.మీ వర్షపాతం నమోదైంది. సాధారణంగానూ ఇక్కడ ఇదే రేంజ్‌లో వర్షం పడుతూ ఉంటుంది. అయితే సిక్కింలో 598.4 మి.మీ వర్షం పడింది. ఇది సాధారణం కంటే 78 శాతం ఎక్కువ.

అధిక వర్షపాతం (20-59 శాతం ఎక్కువగా) వర్షపాతం నమోదైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో- మధ్యప్రదేశ్, గుజరాత్, దాద్రా & నగర్ హవేలీ, దమన్ & దీవ్, ఝార్ఖండ్, అసోం ఉన్నాయి.మధ్యప్రదేశ్‌లో 418.4 మి.మీలకు బదులుగా 645.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 54 శాతం ఎక్కువ.గుజరాత్‌లో 463.2 మి.మీ (35 శాతం ఎక్కువ) వర్షపాతం నమోదైంది.ఇక కేంద్రపాలిత ప్రాంతాలైన దాద్రా & నగర్ హవేలీ, దమన్ & దీవ్‌ల్లో 1153.8 మి.మీలకు బదులుగా 1466.1 మి.మీ వర్షం కురిసింది. ఇది సాధారణం కంటే 27 శాతం ఎక్కువ.ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ , దిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, గోవా, త్రిపుర, మిజోరం, బంగాల్, జమ్మూకశ్మీర్, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి సహా అండమాన్, నికోబార్ దీవుల్లో సాధారణ వర్షపాతం నమోదు అయ్యింది. ఐఎండీ గణాంకాల ప్రకారం ఈ ప్రాంతాల్లో సగటున 19 శాతం లోపు వర్షపాతం నమోదైంది.

తక్కువ వర్షపాతం నమోదైన రాష్ట్రాలు ఇవే!

అరుణాచల్‌ప్రదేశ్, అసోం, బిహార్, దిల్లీ, మహారాష్ట్ర, లక్షద్వీప్‌లోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే (20 నుంచి 59 శాతం మేర) తక్కువ వర్షపాతం నమోదైంది.

సాధారణంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో 942.2 మి.మీ వర్షం పడుతూ ఉంటుంది. కానీ ఈసారి 521.8 మి.మీ మేర (45 శాతం తక్కువ) వర్షపాతం నమోదైంది.

బిహార్‌లో ఈసారి 272 మి.మీ వర్షం పడింది. ఇది సాధారణ వర్షపాతం 474.2 మి.మీ కంటే 43 శాతం తక్కువ.జూన్-సెప్టెంబర్ రుతుపవనాల కాలంలో భారతదేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెం.మీ కంటే 106 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని మే నెలలో ఐఎండీ అంచనా వేసింది. ఈ 50 ఏళ్లలో మన దేశంలో సగటు వర్షపాతం 96 శాతం - 104 శాతం మధ్య నమోదు కావడాన్ని సాధారణంగా పరిగణిస్తుంది ఐఎండీ.

లద్ధాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఈశాన్య ప్రాంతాలు, బిహార్, ఝార్ఖండ్, బంగాల్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు మినహా, దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.పంజాబ్, హరియాణా, కేరళ, తమిళనాడులోని కొన్ని (ఐసోలేటెడ్ ఏరియా) ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు టెండర్లకు ఆహ్వానం

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ :

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ కీలక ముందడుగు వేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను ఈపీసీ (ఇంజినీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్స్ట్రక్షన్) విధానంలో ఆహ్వానించింది. మొదటి దశ (ఫేజ్-1)లో మొత్తం 38.4 కిలోమీటర్ల మేర రెండు కారిడార్లలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా,కారిడార్-1 నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు ఏర్పడనుంది. ఇక కారిడార్-2 బస్టేషన్ నుంచి పెనమలూరు వరకు సాగనుంది. కారిడార్-1లో 4.7 కిలోమీటర్ల పొడవున డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మెట్రో రైలు మార్గంలో మొత్తం 32 స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. అదనంగా, ఒక ప్రత్యేక ప్రాంతంలో భూగర్భ మెట్రో స్టేషన్ కూడా నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, విశాఖపట్టణం మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను ఇప్పటికే పిలిచిన సంగతి తెలిసిందే.

## 6 న క్యాబినెట్లో జర్నలిస్ట్ ల సమస్యలపై సానుకూల నిర్ణయం

### అక్రిడేషన్లు, ఇళ్ళు, పించన్లపై అజెండా- రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఆగస్టు ఆరవ తేదీన జరుగు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకొంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు సోమవారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుమహంతి నారాయణ్, జి. శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బి. శివ ప్రసాద్,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఏపీడబ్ల్యుజేఎఫ్ సంయుక్త కార్యదర్శులు నాగేశ్వరరావు, నగేష్ లు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తమకు తెలియంది కాదని ఇల్లు లేదా ఇంటి స్థలం, అక్రిడేషన్ కార్డులు మరియు పించన్లు ఇచ్చే ప్రక్రియపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకొంటామని పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల పింఛన్లపై పదేపదే ప్రస్తావిస్తూ వస్తున్నారని చెప్పారు. జర్నలిస్టుల కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా పథకం, ఎటాక్స్ కమిటీలు, ఓల్డ్ ఏజ్ హొమ్ వంటివి ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.

## జన సైనికులు ప్రజలతో మమేకం కావాలి: జనసేన ఎమ్మెల్సీ నాగేంద్రబాబు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జనసేన పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు, పార్టీ పటిష్టతకు జనసేన నాయకులు అవిరల కృషి చేయాలని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె. నాగేంద్రబాబు కోరారు.విశాఖలో పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఆరుగురు నవ వధువులకు బంగారు తాళి బొట్లు, పుష్పవతి అయిన ఒక అమ్మాయికి వెండి పట్టీలు, పట్టు వస్త్రాలను నాగేంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు.కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కందుల నాగరాజు నేతృత్వంలో30వ వార్డుకు చెందిన సిహెచ్ జయ చంద్రిక, 35వ వార్డుకు చెందిన కే. మేఘన, 34వ వార్డుకు చెందిన డి. శ్రీవల్లి,32వ వార్డుకు చెందిన బి. లక్ష్మి, కే జోన్నా, 39 వ వార్డుకు చెందిన ఆర్.లతకు బంగారు తాళిబొట్లు, పట్టు వస్త్రాలు, వెండి పట్టిలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ భవిష్యత్తు జనసేన పార్టీ దే అని అభివర్ణించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.డాక్టర్ జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ కూడా ప్రజలను నేరుగా కలవాలని చెప్పారు.వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన పార్టీ నాయకులు కూన తాతారావు,విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, అలాగే ఇతర వార్డుల కార్పొరేటర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం: భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి




రాష్ట్రంలో 25 లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకం అందించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఇంటికి ఒక్కరు చొప్పున వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మ ఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వాలనే సత్సంకల్పంతో 67 లక్షల మందికి అందించడం జరిగిందని ఆయన వివరించారు. పద్మనాభం మండలం తునివలస గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కంటే ధనిక రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ రూ.700 నుంచి రూ.2 వేల పెన్షన్ మాత్రమే ఇస్తుండగా.. పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4 వేల నుంచి రూ.15 వేల చొప్పున చొప్పున పెన్షన్లు అందిస్తుండడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఆగస్టు 15 నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 2014 – 19 లో ఎమ్మెల్యేగా.. మంత్రిగా.. రూ. 4,700 కోట్లతో భీమిలిలో చేసిన అభివృద్ధి మళ్లీ కావాలని కోరుకుని ప్రజలు 93 వేల భారీ మెజారిటీ ఇచ్చారని.. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తునివలస సర్పంచ్ ఆర్.ఎస్.ఎ.ఎన్. మూర్తి, మండల టీడీపీ నాయకులు కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కంటుభుక్త వెంకటలక్ష్మి, ఎం.నందీశ్వరరావు, మహేష్, కురుమిన లీలావతి, నందిని, కాళ్ళ సత్యనారాయణ, పావని, ఆవాల గంగరాజు, గాడు వెంకటప్పడు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, పాండ్రంగి అప్పలరాజు, శ్రీకాంత్ రాజు, గాడు తాతినాయుడు, మొకర అప్పలనాయుడు, ఎం.పి.డి.ఓ. విజయ్ కుమార్, ఎమ్మార్వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలపై పిల్ల సైకోల విష ప్రచారం రాష్టానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఏపీ పునర్నిర్మాణం దిశగా కొత్త పుంతలు తొక్కుతుంటే.. దెయ్యాల్లా వైసీపీ సైకో మూకలు అడుగడుగునా అడ్డుపడేందుకు కుట్రలు చేస్తున్నారు.. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడంలేదు. నీచ రాజకీయాలు, అబద్ధాలతో ఏదో రకంగా ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించేందుకు యత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రభుత్వం త్రికరణశుద్ధిగా ముందుకు వెళ్తుంది. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. నేడు చంద్రబాబునాయుడు కృషితో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తుండగా.వాటిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇది రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తున్న కుట్రలో భాగమే. వాస్తవాలను వక్రీకరించడం వైసీపీ నేతలకు వృత్తిగా మారింది. ఇప్పటికే 9 ఎస్ఐపిబి సమావేశాల్లో దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయి. వీటి ద్వారా 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. “లిక్కర్ స్కాం”, “సిలికాన్ స్కాం”, “శాండ్ స్కాం”వంటి వేల కోట్ల అవినీతి బయట పడటంతో దానిని డైవర్ట్ చేసేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనపై అనవసర విమర్శలు చేస్తున్నారు. వైసీపీ హయాంలో ఐటీ శాఖా మంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించినవి బెల్టు షాపులు మాత్రమే. అలాంటి నేతలు నేడు పరిశ్రమలపై మాట్లాడటం శోచనీయం. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడేది వాస్తవాలు కాదు. తప్పులు ముడిపెట్టి మాట్లాడటమే ఆయనకు తెలిసింది. ఎవరి మీదైనా ఎక్కడైనా ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేయడమే రాజకీయం అనుకుంటున్నాడు. ఉర్సా కంపెనీ విషయం చూస్తే ఇది మరింత స్పష్టంగా అర్థం అవుతుంది.. ఎందుకంటే ఆరోపణే అబద్దం కాబట్టి. అమర్ మాత్రం అదే అంశాన్ని మళ్లీమళ్లీ మాట్లాడుతూ తనను ప్రజలే ఛీకొట్టేలా వ్యవహరిస్తున్నాడు.. అపోలో టైర్స్ నుంచి హెచ్ ఎస్ బి సి వరకు, చివరకు లులూ సంస్థను కూడా పారిపోయేలా చేశారు. ఇప్పుడు మళ్లీ అదే కంపెనీలను తిరిగి రప్పించేందుకు చంద్రబాబు, లోకేష్లు పనిచేస్తున్నారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. అనే భయంతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారు.వాస్తవాలను కప్పెట్టాలనుకోవడం సముద్రాన్ని పిడికిటిలో బిగించాలన్న మూర?త్వమే అవుతుందని వైసీపీ నేతలు అర్థం చేసుకుంటే మంచిది అని హెచ్చరిస్తున్నాం.

## ఆరోగ్య ఆంధ్ర, స్వర్ణాంధ్ర సాకారానికి కలిసికట్టుగా అడుగులేద్దాం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

### అపోహలు తొలగించి.. ఆయుష్ పోయండి..

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

ప్రాచీన వైద్య విధానం మన దేశ వారసత్వ సంపద అని.. ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ, హెూమియోపతి (ఆయుష్)పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించి, ప్రభుత్వాల చొరవ, ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.
సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్ను ఏర్పాటు చేశారు. ఆయుష్ వైద్యులు పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన వారితో పాటు కలెక్టరేట్ సందర్శకులకు సంప్రదాయ వైద్య విధానాల విశిష్టతను వివరించడంతో పాటు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ద్వారా 130 మందిని పరీక్షించి, ఔషధాలు అందించారు. కలెక్టర్ లక్ష్మీశ ఇగ్నైట్ సెల్ను సందర్శించి ఆయుష్ వైద్యులకు వివిధ సూచనలు చేశారు. జిల్లాలో ఏడు ఆయుష్మాన్ మందిర్లు, ఆరు ఆయుష్ డిస్పెన్సరీలు ఉన్నాయని.. అదేవిధంగా విజయవాడలో డా. ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, డా. నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉన్నాయని, వీటిద్వారా మెరుగైన సేవలు అందించేలా అధికారులు కృషిచేయాలని సూచించారు.




రాష్ట్ర ప్రభుత్వం సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047ను ఆవిష్కరించడం జరిగిందని.. ఆరోగ్య ఆంధ్ర సాధనలో ఆయుష్ విభాగం కూడా కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఇటీవల యోగా ఔన్నత్యాన్ని ప్రజలందరికీ చేరువచేసి, ఆరోగ్య ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాలు విజయవంతమయ్యాయని, ఇదే స్ఫూర్తితో ఇతర ప్రాచీన వైద్య విధానాలను భావితరాలకు అందించేందుకు సమష్టిగా అడుగులేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, డా. పి.సుకన్య, డా. మొహమ్మద్ జునీద్, డా. విష్ణువర్ధన్, పీజీ స్కాలర్లు, హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు

## పేదల అభ్యున్నతికి కృషి: ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి



భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమ లోని నిరుపేద చిరు వ్యాపారులకు ఇద్దరికీ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి టిఫిన్ బండి, మరియు తోపుడు బండిని పంపిణీ చేశారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుమారు రూ 40 వేలు విలువజేసే బండ్లను అడ్డూరి శ్రీరామ్,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి వారికి అందించారు.. 56 వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన అత్తలూరు రామ్మోహన్ రావు టిఫిన్ సెంటర్ నడుపుతూ జీవనోపాధి సాగిస్తున్నాడు నిరుపేద ఐన రామ్మోహన్ రావు కు టిఫిన్ బండి అందజేయాలని 56 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నున్న కృష్ణ ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేయగా టిఫిన్ బండిని అందజేశారు .అదేవిధంగా 51 వ డివిజన్ నెహ్రూ బొమ్మ సెంటర్ కు చెందిన పోలవరపు చంద్రమ్మ కు తోపుడు బండిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే చిరు వ్యాపారులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ తోపుడుబండ్లను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. చిరు వ్యాపారస్తులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎల్లప్పుడూ అండగా ఉంటారని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు నున్న కృష్ణ, లవిన్ బాబు, ఏలూరి సాయి శరత్, వల్లూరు మధుసూదన రావు, రేగళ్ల లక్ష్మణరావు, అలుగుండ్ల సుబ్బారెడ్డి, వేవిన నాగరాజు,మంగళపురి మహేష్ , గాయత్రి ,విజయకుమారి, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత

### కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి



ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి ను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, 44 వ డివిజన్ టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, మరియు కూటమి నేతలతో కలిసి అందజేశారు.44వ డివిజన్ విద్యాధర పురం కు చెందిన నూనె రామ్మోహన్ రావు(70) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా 44 వ డివిజన్ టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ .సీ కొరకు దరఖాస్తు చేశారు. వారికి రూ5 లక్షల ఎల్.ఓ.సీ ను అడ్డూరి శ్రీ రా మ్ , ఎ న్డీ ఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతల తో కలిసి అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు అబ్దుల్ అజీజ్, తాజుద్దీన్, కనకరావు , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు దొడ్డ రాజా, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు .

## చంద్రగిరి పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించండి!!

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దేవర మనోహర్ వినతి..


ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి పకృతి వనరులకు పుట్టినిల్లు. అలాగే తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, తిరుచానూరు, శ్రీనివాసమంగాపురం, రాయలచెరువు, శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి చారిత్రాత్మక కోట వంటి పర్యాటక ప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా తిరుపతి పర్యటనలో ఉన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.



దేశవిదేశాల నుంచి లక్షల మంది భక్తులు తిరుమలలో వెలసిన ఉన్న శ్రీ వైకుంఠ నాథుని దివ్యదర్శనం కోసం వస్తుంటారు. తిరుపతికి ఆనుకుని ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో సరైన వసతులు లేక పర్యాటక ప్రాంతాల సందర్శన చేసుకోలేక భక్తులు వెనుదిరుగుతున్నారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం దర్శించుకుని అక్కడి నుంచి రాయలచెరువు సందర్శించుకునే వెసులుబాటు కల్పించాలి. అక్కడి నుంచి శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి కోట, తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, శ్రీనివాసమం గాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేయవచ్చు. మొత్తం టూర్ కు సంబంధించి ప్యాకేజీతో ట్రావెల్ ట్రిప్ లు ఏర్పాటు చేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తలకోన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆర్థికంగా దోహదపడుతుంది. రాయలచెరువు, కళ్యాణి డ్యాం లలో బోటింగ్ ఏర్పాటుతో కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయని దేవర మనోహర్ పేర్కొన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పై అంశాలను పరిగణనలోకి తీసుకుని పర్యాటక అభివృద్ధికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## సిర్డ్ సంస్థ ఆధ్వర్యం లో రాత పుస్తకాలు పంపిణి..!



ప్రజాభూమి, చంద్రగిరి:

కొటాల మోడల్ ప్రైమరీ పాఠశాల నందు ఏకం యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో, సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, 80 మంది పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సింగు సుధా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా కష్టపడి కాకుండా, ఇష్టపడే చదవాలని ,అలాగే ఏకం యు.ఎస్.ఎ వారు ఎక్కడో మారుమూలన ఉన్న పేద విద్యార్థులకు గుర్తించి, వారికి సిర్డ్ సంస్థ ద్వారా నోట్ బుక్స్ అందజేయడం చాలా అభినందనీయం అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండపాణి మాట్లాడుతూ ఏకం యూఎస్ఏ వారు సిర్డ్ సంస్థ ద్వారా నోట్ బుక్స్ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని, ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్న స్థాయికి వచ్చాక ,తమ సొంత గ్రామానికి సొంత పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమ శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏకం సంస్థ ద్వారా వెయ్యి మందికి పైగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తామని, అందులో భాగంగా ఈరోజు కొటాల గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల నందు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటాల గ్రామపంచాయతీ టీడీపీ గ్రామ అధ్యక్షులు విష్ణు, వార్డ్ మెంబర్ మల్లికమ్మ ఉపాధ్యాయులు రాజేంద్ర, వెంకట్ నాగులు, లక్ష్మీనారాయణ, సరస్వతమ్మ, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## భగవాన్ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో శాఖాహార సద్భావన ర్యాలీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



అహింసా పిర మిడ్ ధ్యాన కేంద్రం,పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజువాక బీసీరోడ్డు,వికాస్ నగర్ కూడలిలో శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు ధ్యాన కేంద్రాల సభ్యులు పత్రీజీ ఆశయ సాధన లో భాగంగా శాఖాహార జగత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరినీ శాఖాహార విశిష్ట తెలియ పరచుతూ ప్లకార్డులు ధరించి నినాదాలతో హెూరెత్తించారు.ట్రస్ట్ కార్యదర్శి మీసాల శివగణేశ్వరరావు, సభ్యులు రేవతీదేవి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా శివగణేష్ మాట్లాడుతూ బ్రహ్మర్షి పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా పట్టణంలో శాకాహార ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రతినిధులు సీతామనోహరి, పీఎస్ఎస్ఎన్.మూర్తి, అప్పారావు, జగదీశ్వరి, బాలాజీ,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులు పలు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి పి.జి.ఆర్.ఎస్ ద్వారా ఫిర్యాదులు

### తక్షణ స్పందనతో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చిర్రి.

ప్రజాభూమి,జీలుగుమిల్లి



నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై బాధితులు సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి పిర్యాదులు సమర్పించారు.బాధితుల సమస్యలను పి.జి.ఆర్.ఎస్ లో నమోదు చేసి, ఎమ్మెల్యే కి సమర్పించగా, ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత శాఖాధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడిగా ప్రజా సమస్యలపై చూపుతున్న స్పందన పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు. "ప్రజల సంక్షేమమే నాకు ప్రథమ కర్తవ్యం" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇంతవరకు ఏ నాయకుడు చేయనివిధంగా, ప్రజల అభ్యర్థనలకు స్పందిస్తూ సమస్యలను తీర్చడం గొప్ప విషయమని స్థానికులు అభినందిస్తున్నారు.

## కొమరం భీమ్ యూత్ ప్రెసిడెంట్‌గా పద్దం వెంకటకృష్ణ

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లిలో కొమురం భీం యూత్ ఏర్పాటు చేయడం జరిగింది... కొమురం భీమ్ యూత్ ప్రెసిడెంట్ గా పద్దం వెంకటకృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ గా తామసింగన్న దొరగారు ని ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీగా మడకం ధర్మరాజు ని ఎన్నుకోవడం జరిగింది. జాయింట్ సెక్రటరీగా బోగ్గం రాంబాబు ని ఎన్నుకోవడం జరిగింది.ట్రెజరర్ గా లూకా రామ్ కుమార్ ని ఇవ్వడం జరిగింది. ఆర్గనైజింగ్ యాక్షన్ కమిటీ,కోరం బుజ్జి, మొడియం సాయి, చింతం పుల్లారావు,పరిష్క రమేష్, యుకా యశ్వంత్,మడకం తమన్న దొర,పొట్టా రాంబాబు, రాజ్ కుమార్,మడకం బుచ్చిరాజు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మండలంలో ఏ సమస్య వచ్చినా సమిష్టికి పరిష్కరించుకుందామని ఆయన అన్నారు.

## వివిధ దేవతలకు శ్రావణమాస సా రే సమర్పణ

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మహిళా భక్తుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు శ్రావణ మాస సారె సమర్పించినట్లు తెలిపారు. ముందుగా సౌత్ నా సెంటర్లోని గంగానమ్మ తల్లి కి, రామాలయంలోని సీతమ్మవారికి వీరభద్ర స్వామి వారి ఆలయంలోని భద్రకాళి అమ్మవారికి పళ్ళు స్వీట్లు, పసుపు, కుంకుమ,చీర,జాకెట్లు సారే గా సమర్పించారు. మహిళలంతా సారెను తమ శిరస్సుపై ఉంచుకుని మేళతాళముల మధ్య ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు.

## వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి! ఏఐటియుసి డిమాండ్!

ప్రజాభూమి, వేలేరుపాడు




భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటి యుసి మండల కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ, అనేక పోరాటాల ఫలితమే బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును సాధించుకున్నారని, అటువంటిది గత ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించడం వల్ల, భవన నిర్మాణ కార్మికులకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. ఈ విధంగా వెల్ఫేర్ బోర్డు నిధులు పెండింగ్ లో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్కే ఖలీల్, రాజేష్, నాని, కృష్ణ ,చంటి, సూరిబాబు తదితరులంతా ఉన్నారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ భుజంగరావుకు అందించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పటి పంపిణీ

ప్రజా భూమి, కామవరపుకోట




316 జీ డిస్ట్రిక్ట్ గవర్నర్ పాపారావు నాయుడు ఆధ్వర్యంలో సోమవారం జీలకర్రగూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ ఆర్ ఆర్ రంగరాజు మరియు రీజినల్ చైర్ పర్సన్ ఆర్ ఆర్ రత్నకుమారి ఆర్థిక సహకారం తో,జీలకర్రగూడెం లయన్స్ క్లబ్ , జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్,ఏలూరు వైభవ్ ఆదర్శ లయన్స్ క్లబ్,చింతలపూడి లయన్స్ క్లబ్బులు సంయుక్తం గా జంగారెడ్డిగూడెం లోని సీతా మహాలక్ష్మి దివ్యాంగుల వృద్ధాశ్రమంలో అందరికీ దుప్పట్లు మరియు నిత్యవసర సరుకుల పంపిణీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు ,లీడర్షిప్ కోఆర్డినేటర్ సత్యస్వరూప్ ,రీజినల్ చైర్ పర్సన్ ఆర్ఆర్ రత్నకుమారి ఎస్ ఆర్ ఆర్ యర్రంరాజు ,జంగారెడ్డిగూడెం అధ్యక్షులు దాసరి శేషు , జీలకర్రగూడెం అధ్యక్షులు రంగరాజు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మానవతా ఆధ్వర్యంలో హై స్కూల్ కు ఫ్యాన్లు పంపిణీ

ప్రజా భూమి, కామవరపుకోట



మానవతా సంస్థ ఆధ్వర్యంలో పలువురికి వివిధ రకాలను అందజేసినట్లు మనతో సంస్థ అధ్యక్షులు పావులూరు గాంధీ చె ప్పా ర ు . సో వ ు వా ర ం తడికలపూడి శాఖ మానవతా నెలవారి సమీక్ష సమావేశం తడికలపూడి జెర్సీ డైరీ ఆవరణలో నిర్వహించారు. ఈ నెలలో చేసిన కార్యక్రమాలు, ఆగస్టు నెలలో చేయబోయే కార్యక్రమాల గురించి మరియు మూడవ తారీఖున జరగబోయే జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనటానికి అందరి సభ్యులను ఆహ్వానించడమైనది. వేగివాడ జడ్పీ హైస్కూల్ లో పాఠశాల విద్యార్థులకు 5 ఫ్యాన్లు నెక్కలపూడి రామచంద్రరావు బహూకరించినారు. తాళ్ల గోకవరం గ్రామానికి చెందిన ఇద్దరు పేద విద్యార్థులకు మానవతా ఉపాధ్యక్షులు జల్లిపల్లి గుప్తా 8000 రూపాయలు విలువగల రెండు సైకిళ్ళు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుంది. మన మానవతా ప్రెసిడెంట్ పావులూరి గాంధీ మన మానవత శాఖ కు లక్ష రూపాయలు డొనేషన్ ఇచ్చుటకు నిర్ణయించినారు. పావులూరు గాంధీ కి, నెక్కలపూడి రామచంద్ర రావు కి, జల్లిపల్లి గుప్తా కి తడికలపూడి మానవతా శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.. అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి..

### - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు,డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు భానుప్రతాప్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు.అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని దానితోపాటు వారి మన్ననలు పొందవచ్చన్నారు.పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నరు.

## "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు రూరల్ మండలంలోని కొత్తూరు, తాళ్ళ గూడెం, కొత్త ముప్పర్రు గ్రామాల్లో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ కి వాడవాడలా ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపుతూ పూలమాలలతో, మహిళల మంగళ హారతులతో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ప్రజలకు తెలిపారు.అదేవిధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా తెలుసుకుంటూ వాటిని నమోదు చేసుకుంటూ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అ ధి కా ర ు ల క ు ఆదేశాలను సైతం జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

## జడ్పీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలసిన పదోన్నతికి అర్హత సాధించిన ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ కార్యాలయ పరిధిలో గల అర్హత కలిగిన 10 మంది ఆఫీస్ సబర్డినేట్లకు పదోన్నతిని కల్పించేందుకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంలో పదోన్నతికి అర్హత సాధించిన సిబ్బంది జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ "సిబ్బంది అభివృద్ధి, ప్రమోషన్ ద్వారా ఉద్యోగ భద్రత మరియు వారి సేవా ఉత్సాహం పెరుగుతుందని నమ్మకంగా ఉన్నాను.
అర్హతలు కలిగి ఉండే ప్రతి ఉద్యోగికి సమయానుకూలంగా పదోన్నతులు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వారం రోజులుగా అందని తాగునీరు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలం లోని అచ్చియ్యపాలెం, దళితవాడలో గత వారం రోజులుగా ప్రజలకు తాగునీరు అందని పరిస్థితి నెలకొంది. తాగునీటి కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గత వారం రోజులుగా దళితవాడలో తాగునీరులేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. వారం రోజులుగా మోటర్ బాగు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తీరు పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ అధికారులు వెంటనే మోటార్ బాగు చేసి వారం తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, ఇబ్బంది పడుతున్న ప్రజలు ఆదుకోవాలని ఫ్రాన్సిస్ కోరారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల సూరమ్మ. టి రాజి, సావిత్రి, కట్లమ్మ, గంగమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు మెరుగుపరచాలని కోరుతూ ధర్నా

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు మెరుగుపరచాలని ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకుకోట రామచంద్రపురం, ఐటిడిఎ ఎదుట సోమవారం సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కమిటీనాయకులు తగరం బాబురావు, కట్టం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ, అధిక వర్షాల కారణంగా ఏజెన్సీలో ప్రజలు విష జ్వరాల బారినబడి, ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తే వైద్య సిబ్బంది వారికి మెరుగైన వైద్యం అందించడం లేదని విమర్శించారు. వైద్యం కోసం ప్రజలు ఆర్ఎంపీలను, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయి%శీ%చి, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని అన్నారు. గవర్నమెంట్ ఆసుపత్రులకు రోగులు వెళితే తక్షణమే వారికి మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ, కామెర్లు లాంటి రోగాలకు రక్త పరీక్షలు నిర్వహించి, సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, మలాథిన్ స్ప్రే చేయించాలని అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు దోమతెరలు ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. పేషెంట్లను జంగారెడ్డిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు,లాంటి ఆసుపత్రిలకు రిఫర్ చేయకుండా ఏజెన్సీ ఆసుపత్రులలోనే వైద్యం అందించాలని, దానికి తగిన ఏర్పాట్లను ప్రభుత్వాలు చేపట్టాలని అన్నారు. కొన్నిచోట్ల రోగులకు ఒక్క మలేరియా టెస్ట్ చేసి రేపు రండి టైఫాయిడ్ టెస్ట్ చేస్తామని, రోగులను ఇంటికి పంపిస్తున్నారు. అలాకాకుండా రోగికి అన్ని టెస్ట్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ ు ట్టా ౦ ు ు గ ూ డె ం మండలంలోని అల్లి కాలువ దగ్గర నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి ఏజెన్సీ వాసులకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో పాము కాటుకు, కుక్క కాటుకు మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని అన్నారు. డాక్టర్లు, ఆసుపత్రి నందు పనిచేస్తున్న వైద్య సిబ్బంది, రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులతో ప్రేమతో మెలగాలని అన్నారు. సాయిబాబా గుడి నుండి ర్యాలీగా బయలుదేరి,ఏజెన్సీలో మెరుగైన వైద్యం అందించాలి, మెరుగైన మందులు ఇవ్వాలి, అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలి అనే నినాదాలతో పిఓ కార్యాలయం చేరుకొని, పి ఓ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొమరం నాగార్జున, పోలేం రాము, కరకాల నడిపి రాజు, అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, అంతర్వేదిగూడెం ఎంపిటిసి కొవ్వాసి గోవిందరాజు, కొరసవారిగూడెం సర్పంచ్ కొరస గంగరాజు, ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ నాయకులు కారం రాఘవ, ఇక్బాల్, పిడిఎస్ యు నాయకులు ఈ.భూషణం, బి. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు, టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి భాస్కర్ సూచనల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండలంలోని రేఖపల్లి పంచాయితీ రేఖపల్లి గ్రామంలో సోమవారం క్లస్టర్ ఇన్చార్జి , జడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి సమక్షంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంనీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను అందరికీ పంచి, సూపర్ సిక్స్ హామిల గురించి, ఈ సంవత్సర కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి, అనగా పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాల్గు వెళ్ళు ఇవ్వటం ఒకటైతే మొదటి నెలలోనే ఒక్కొక్కరికి రూ" 7000ఇవ్వటం జరిగిందనీ తదితర అంశాలను ప్రజలకు వివరించారు. అలాగే వారు ప్రజలతో మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం జరుగుతుందనీ, ఉచిత గ్యాస్, తల్లికి వందనం పతాకల గురించి, ఈ ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి ప్రతి కుటుంబానికి వెళ్ళి పూర్తిగా వివరిస్తూ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బురక కన్నా రావు, బీరక సూర్య ప్రకాష్ రావు, బురక సారయ్య , వీర్ల శ్రీనివాస్, పులి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరపాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఆగస్టు 09న ఐటీడీఏ కార్యాలయంలో జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు.సోమవారం కె.ఆర్.పురం ఐటీడీఏలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బాలరాజు , "ఆదివాసీల హక్కులు, సంస్కృతి, జీవన విధానాలపై సమాజంలో విస్తృత అవగాహన అవసరం అన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని సందేశాత్మకంగా, ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలు సమష్టిగా పనిచేయాలి" అని పేర్కొన్నారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఎస్ కన్స్ట్రక్షన్ హాల్లో పిఠాపురం నియోజకవర్గం ఆర్యవైశ్య షెడ్యూల్ కి సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో ఆర్యవైశ్య అధ్యక్షులు గా రేపాక రమేష్ . ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి శ్రీరామ్ కంచర్ల నగేష్ కొత్తపెల్లి మండలానికి కూరగాయల కృష్ణ సుతామిల్లి సతీష్ గడిమిశెట్టి వెంకటరావు గొల్లప్రోలు మండలానికి ములుకూరి వెంకటరాజు కేతర శెట్టి లక్ష్మీప్రసాద్ మెంతాస్ వి వి రమణమూర్తి ప్రమాణస్వీకారం చేశారు.పట్టణంలో ఆర్యవైశ్యులంతా సంకేతంగా ఉండి అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిద్దామని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామణ సత్యనారాయణ పిలుపునిచ్చారు.. పట్నంలోని ఎస్ కన్స్ట్రక్షన్ హాల్ ఆర్యవైశ్య మహాసభలు పిఠాపురం గొల్లప్రోలు కొత్త పిల్లి మండలాల నూతన కమిటీ లు ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన కార్యవర్గ ప్రతినిధులతో కాకినాడ జిల్లా అధ్యక్షుడు పూలపర్తి కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు జిల్లా అధ్యక్షుడు వెలగ వెంకట నగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ ఆర్యవైశ్య అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయాల్లోకి ఆర్య వైశ్యులు కూడా రావాలని ప్రముఖులు ఉన్నారని అలాగే పిఠాపురంలోని మున్సిపల్ ఎలక్షన్లో ఒక కౌన్సిలర్ సీటు తెలుగుదేశం పార్టీ నుంచి ఆర్యవైశ్యలకు ఇస్తామని అన్నారు.మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గ్రంధి నారాయణరావు బాబ్జి ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు ప్రతినిధులు పేరూరు గాంధీ వినుకొండ కామరాజు కొత్త కొండబాబు పేరూరు గాంధీ భక్తుల సత్తిబాబు లోకచర్ల సత్యనారాయణ నర్ల తాతాజీ ఇమిడిసెట్టి నాగేంద్ర లలిత ఇండస్ట్రీ అధినేత మట్టి శ్రీనివాసు బోడ సతీష్ మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జగ్గయ్య చెరువుకులో రోడ్ మార్గం చూపించండి

### పి జి ఆర్ ఎస్. అర్జి పెట్టుకున్న బాలి పిల్లి రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం జగ్గయ్య చెరువు లో 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 348 ప్లాట్ నెంబర్ నుండి 1885 ప్లాట్ వరకు సీసీ రోడ్డు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో 2018లో రోడ్ వేస్తున్నామని చెప్పి కంకరి ఇసుక మెటీరియల్ వేశారు మరుసటి రోజు ఈ రోడ్డు ఇక్కడ కాదు వేరే చోట అని 4 ఇల్లు ఉన్న కాడ వేయడం జరిగినది మేము అప్పుడు కమిషనర్ ని కలిసిన వెంటనే ఆయన అదే సమాధానం చెప్పారు మళ్లీ 2024 లో అరవింద కంపెనీ వారు రోడ్ వేస్తున్నారని చెప్పి ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిందని చెప్పారు 14 ఫైనాన్స్లో ఒకసారి పెట్టడం జరిగింది అప్పుడు కాంట్రాక్టర్ నేను వెయ్యనుఎవరితో చెప్పుకుంటే చెప్పుకోండి అని చెప్పి మా మీద తిరగబడడం జరిగినది . ఇప్పటి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు మా మీద దయతలిచి వెంటనే రోడ్డు ఎంచవలసిందిగా కోరుతున్నాము జగ్గయ్య చెరువులో ఎప్పుడు వర్షం కురిసిన మా ఇళ్ళ మధ్యనే వాటర్ ఉండిపోతుంది దానివల్ల మా పిల్లలు స్కూల్ కి వెళ్ళాలి అన్న మేము బయటికి వెళ్ళాలి అన్న మోకాలు లోతు నీరులోంచి వెళ్ళవలసి వస్తుంది లేనిపోని అనారోగ్యాలకు గురవుతున్నాము కావున మా సమస్యను వెంటనే పరిష్కరించగలరని ఈరోజు గ్రీవెన్స్ సెల్ లో పడా ఆఫీసులో మా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు 21 వ వార్డు కౌన్సిలర్ కావా డా పోశయ్య బండి రవి మరియు స్థానిక పెద్దలు మహిళలు పాల్గొన్నారు

## విద్యార్థులతో బహులార్ధ సదస్సు నిర్వహించిన ఎస్సై వెంకటేశ్వరరావు

ప్రజా భూమి రౌతులపూడి



కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వులు మేరకు రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రౌతులపూడి ఎస్ ఐ వెంకటేశ్వరరావు బహుళార్థ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉన్నత పాఠశాల విద్యార్థులకు కొన్ని విషయాలపై అవగాహన కల్పించారు. సమాజం పైన, ఆరోగ్యం పైన మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆకతాయిల వేధింపులపై తీసుకోవాల్సిన చర్యలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, సామాజిక మాధ్యమం ఆకర్షణలు వంటి విషయాల పట్ల అవగాహన కల్పించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సానుకూలంగా స్పందించారు. మహిళా భద్రత, బాలికా సంరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యతలలో అగ్రస్థానం నిలుస్తాయని,ఈ కార్యక్రమం అన్ని విద్యాసంస్థల్లో నిరంతరం కొనసాగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలియజేశారు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి సమాజం పైన సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన చట్టాల పైన అవగాహన కలిగి ప్రతి విద్యార్థి ఉండాలని ఆట పాటలతో పాటు చదువు ఎంత ముఖ్యమో సమాజం పట్ల కూడా ప్రతి ఒక్క విద్యార్థి కూడా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు

## ముద్రగడ పద్మనాభంఆరోగ్యం మెరుగుపడాలని కోరుకుంటూ ముద్రగడ సతీమణి పద్మావతి మృత్యుంజయ హోమం



ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి లో సంత మార్కెట్ రోడ్ లో ఉన్న వినాయకుని ఆలయంలో మాజీ మంత్రి వైసిపి నేత పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని కోరుకుంటూ వర్తక సంఘం ఏర్పాటు చేసిన మృత్యుంజయ హోమం కార్యక్రమంలో ముద్రగడ సతీమణి ముద్రగడ పద్మావతి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## రైతు సేవ కేంద్రాలలో రైతులకు ఉచితంగా పొలం గట్లపై వేయుటకు కంది విత్తనాలు పంపిణీ...



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం లో సొసైటీ బిల్డింగ్ నందు సోమవారం రైతు సేవా కేంద్రంలో రైతులకు పొలంగట్లపై వేసుకునేందుకు కంది విత్తనములను సొసైటీ నూతన అధ్యక్షుడు పెంటకోట మోహన్ రావు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంటకోట మోహన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతే ద్యేయం గా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం కో మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతటి ఈశ్వరుడు సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణ్ రావు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పెంటకోట కృష్ణ .వడ్డీ నాగ దుర్గ తో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## చారుమజుందార్ 53 వ బలిదానవారోత్సవం

### సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్లో సిపిఐ ఎంఎల్ చారు మజుందార్ జూలై 28న అమరవీరుల 53 వ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు నాయకత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజూలై 28 తేది న భారత కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో గొప్ప విప్లవకారులలో ఒకరైన సిపిఐ(ఎమ్ ఎల్ )అప్పటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారు మజుందార్ పోలీస్ తూటలకు బలై యాభై మూడు కానున్న సందర్భంగా బలిదానం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మేము మా అత్యంత గౌరవ ప్రదమైన నివాళులు ఆయన కి అర్పిస్తున్నామన్నామని తెలిపారు. చారు మజూందర్ కమ్యూనిస్ట్ ఉద్యమ పురోగతికి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన మహా ఘనత్తికెక్కిన దివంగత నేత మహా నాయకుడన్నారు. సి పి ఐ (ఎమ్ ఎల్) పార్టీ కి చెందిన అమర వీరులందరికీ మేము మా అత్యంత గౌరవ ప్రదమైన నివాళు లు అర్పిస్తున్నామని వ్యాఖ్యా నించారు. ఈ సందర్భంగా చారు మజుందార్ అమర్ రహే అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి,గుమ్మడి పాదాలమ్మ,యువజన సంఘం నాయకులు కందుల క్రాంతి కుమార్,ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు. రెడ్డి ఆనంద్ పాల్,గుణపు సాయి. కందుల కృపా ప్రసాద్,కందుల వరలక్ష్మి,చందక ప్రసాద్,కొంతం రాజు,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## లంపకలోవ సొసైటీని లాభాల బాటలో పెట్టండి :ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు

ప్రత్తిపాడు మండలం, లంపకలోవ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ డైరెక్టర్లు మదినే దొరబాబు, కంచుపాటి సూరిబాబు లకు అభినందనలు తెలుపుతూ సొసైటీ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలని పిలుపునిచ్చారు. లంపకలోవ సొసైటీని లాభాల బాట పట్టించాలని ఎమ్మెల్యే సత్య ప్రభ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీయే కూటమి శ్రేణులు, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ్లలో హైందవ చైతన్యం తీసుకురావడమే వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశం..

### .రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్కీడ్రా ద్వారా 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులు పంపిణీ.

ప్రజాభూమి గోకవరం




మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే బంగారు వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశమని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం సూర్య ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక-3 కార్యక్రమం విజయవంతమైంది. తొలిత కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి దంపతులను అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, పూర్ణ కలశంతో స్వాగతం పలికి, పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వాలన చేసి లక్కీ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డ్రాలో గెలిపోందిన 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులను కంబాల శ్రీనివాసరావు, దంపతులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో మహిళలు ఎంతో సంతోషంగా, పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో 2023 సంవత్సరంలో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. అప్పుడు లక్కీ డ్రాలో బంగారు రూపులు గెలుపొందిన పేద మహిళలు కన్నీరుమున్నీరయ్యి, ఎంతో అదృష్టంగా భావించారని, వారి ఆనందాన్ని కళ్లారా చూసానన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక-3 మొదలుపెట్టామన్నారు. గత ఏడాది పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని, లక్కీ డ్రాలో గెలుపొందని మహిళలకు మాత్రమే ఈ ఏడాది లక్కీ డ్రా నిర్వహిస్తున్నామన్నారు.. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో బంగారు వరలక్ష్మి కనుక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాజానగరం, సీతానగరం గ్రామాల్లో కొత్త రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. లక్కీ డ్రాలో రూపులు రాని మహిళలకు కనకదుర్గమ్మ అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్ పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, పసల గణేష్, దేశాల నరేష్, మంగరౌత్ పద్దరాజు, మహిళలు, పాల్గొన్నారు..

## ఆదినారాయణ రెడ్డి ని కలిసిన మాట వాస్తవమే -వాస్తవాలు నిరూపిస్తే బహిరంగంగా ఉరి తీయండి

### బహిరంగ సవాల్ కు నేను సిద్ధం ! మీరు సిద్ధమా! మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



2016 సంవత్సరంలో ముద్దనూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వడ్డెర సంఘం నాయకులతో కలిసి ఆదినారా యణ రెడ్డిని కలిసిన మాట వాస్తవమే నని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వైయస్ మనోహర్ రెడ్డి నివాస ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డెర్లకు లోన్లు ఇప్పిస్తానని టిడిపి నాయకు డు మల్లికార్జున్ రెడ్డి చెప్తే 2016 సంవత్సరంలో ముద్దనూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తాను వడ్డెర సంఘం అధ్యక్షుడిగా ఆదినారాయణ రెడ్డిని కలిశానని, కేవలం వడ్డెర కులస్తుల కోసమే ఆదినారాయణ రెడ్డి కలిసి అడగడం జరిగిందన్నా రు. కానీ నన్ను అక్కడ ఆదినారాయణ రెడ్డి పార్టీ లో చేరాలని అడిగిన మాట కూడా వాస్తవమే అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైయస్ కుటుం బాన్ని నమ్ముకొని ఉన్నానని పార్టీ మారే ప్రసక్తి లేదని చెప్పడం జరిగిందన్నారు. ఆదినారాయణ రెడ్డి వడ్డెర కులస్తులకు లోన్లు కూడా ఇవ్వకుండా మోసం చేశారన్నారు . హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను డబ్బులు తీసుకున్నట్లు నువ్వు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమన్నారు. లేనిపోని అబండాలు వేసి విలువలు లేని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మా బంధువులకు ఆరోగ్యం బాగాలేద ని డబ్బులు అడిగినట్లు నువ్వు అన్నావు ఎక్కడ అడిగాను ఎవరిని అడిగానో నిరూపించాలన్నారు. దీన్ని కూడా ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధమన్నారు. క్రమశిక్షణ గల నాయకునిగా వైఎస్ కుటుంబం దగ్గర ఉన్నానని ఆయన అన్నారు . తెలుగుదేశం పార్టీలో నాకు ఉన్న ఒక స్నేహితుడు మల్లికార్జున్ రెడ్డి అని ఆయనే ప్రత్యక్ష సాక్షి అన్నా రు. వైయస్ వివేకానంద రెడ్డికి ఓటు వేశానని, తాను ఒక తండ్రికి పుట్ట కాబట్టి వివేకానంద రెడ్డికి ఓటు వేశానన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ నాయకులు డబ్బుతో మభ్య పెట్టాలని కానీ లొంగలేదన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు తనపై దాదాపు 18 అక్రమ కేసులు నమోదు చేయించారని ఆయన తెలిపారు. రాంగోపాల్ రెడ్డి ని ఓడించడానికి ఎంతో మంది తెలుగుదేశం నాయకులు కుట్రప న్నారని, అవి కూడా తొందర్లో బయటపెడతానన్నారు. కోటి రూపాయలు, 20 కోట్ల పనులు,గన్ మెన్ ఇస్తాం తెలుగుదేశం పార్టీలో చేరాలని తనను మభ్యపెట్టర న్నారు. తాను బహిరంగంగా సవాలు విసురుతున్న తెలుగుదేశం నాయకులతో లబ్ధి పొంది ఉంటే పూలంగళ్ల దగ్గర ఉరితీయాలని ఆయన అన్నారు. తాను తెలుగుదేశం నాయకులతో అవినాష్ రెడ్డి వల్ల నష్టపోయా అని చెప్పడం అవాస్తవమన్నారు. వైయస్ కుటుంబ సభ్యులు సహాయంతో ఎంతోమంది సహాయం చేశానని ఒక కరోనా సమయంలోనే దాదాపు 15 లక్షలు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తాను ఏ తెలుగుదేశం నాయకులతో మాట్లాడాలో మాట్లాడినాను నిరూపిం చాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తనపై ఆరోపణలు మాని విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని తెలుగుదేశం నాయకులకు సూచించారు.

## మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం-అబలకు అండగా ఉంటాం

### వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గం లో తెలుగు తమ్ముళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకొని మహిళలను వేధించడంతోపాటు పని కావాలంటే పక్కకు రావాలని బరితెగించి మరి రెచ్చిపోతున్నారని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆరోపించారు. సోమవారం వైసీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వాసుపత్రిలో పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికురాలు ఒక ఆడియోను విడుదల చేసిందని. ఈ ఆడియోలో కొంతమంది నాయకులు వారి అనుచరులతో పని కావాలంటే పక్కకు రావాలని వేధిస్తున్నారన్న స్పష్టమవుతోందన్నారు. న్యాయం కోసం ఆ కార్మికురాలు పోలీసులను ఆశ్రయిస్తే, ఆమె ఫిర్యాదును సైతం తీసుకోలేని స్థితిలో పోలీసులు ఉన్నారని పేర్కొన్నారు. ఇది చాలాదన్నట్లు టిడిపి నాయకులు ఆమెను భయభ్రాంతులకు గురిచేసి ఊరినే వదిలిపెట్టి పోయే విధంగా చేస్తున్నారు. తనను ఎక్కువమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని వీడియో చేసి సామాజిక మాధ్యమాల్లో తన ఆవేదనను విన్నవించిందని పేర్కొన్నారు. అదే వీడియోలో తనకు ప్రాణహాని ఉందని సైతం పేర్కొందని, ఈ విషయాలు రెండు రోజుల క్రితం అనధికారికంగా పర్యటించిన ఎమ్మెల్యే సతీమణి నందమూరి వసుంధర దేవికి తెలుసునని అన్నారు. ఈమెతో చింటూ అనే వ్యక్తి పుష్పగుచ్ఛమిచ్చి ఫోటో సైతం దిగారని తెలిపారు. వేధింపులకు పాల్పడిన చింటూ ను ఏ విధంగా అనుమతిస్తారని ప్రశ్నించారు. ఈ విషయాలన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలకు తెలియవా అంటూ ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాల్లో ఇంత జరుగుతున్నప్పటికీ కార్యకర్తలను కట్టడి చేయడంలో బాలకృష్ణ పిఏలు విఫలమయ్యారన్నారు. బాధితురాలు ప్రాణహాని ఉందని చెబుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకొని కార్మికురాలికి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో ఆ అబలకు అండగా ఉండి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

## బెస్త (గంగపుత్రు) ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం విజయవంతం

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం గంగపుత్ర కమ్యూనిటీ హాల్ అనంతపురంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వందలాది మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అడిషనల్ జడ్జి సత్యవాణి, నెల్లూరు జిల్లా వినియోగదారుల ఫోరం జడ్జి రెడ్డి శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాయలసీమ జిల్లాల నుంచి బెస్త సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల దాదాపు 105 మందికి పైగా వధూవరులు పాల్గొన్నారు. తమ, తమ సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఎంతో ఉపయోగపడిందని బెస్త సేవ సంఘం జిల్లా అధ్యక్షులు కెవి రమణ కొనియాడారు. బెస్త ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం జయప్రదం చేసినందుకు జిల్లా బెస్త సేవా సంఘం నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు మేక చంద్రబాబు, గొడుగు విజయలక్ష్మి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటంక, మహిళ జిల్లా అధ్యక్షురాలు బెస్త రాజేశ్వరి, మాజీ సర్పంచ్ రమేష్, నగర ఉపాధ్యక్షులు గంగన్న, నాగేంద్ర ట్రెజరర్, బెస్త కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తిమ్మమాంబ, శంకర్ ప్రసాద్, సుబ్బరాయుడు నెల్లూరు, రెడ్డప్ప బీసీ, అశ్వర్థ నారాయణ తిరుపతి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామ్మోహన్, శ్రీనివాసులు ధర్మవరం, వైటి చెరువు ఆదినారాయణ, శివశంకర్ రాప్తాడు, నాగరాజు గాళం, గంగాధర్, శంకరయ్య, శ్రీనివాసులు పామిడి, హరినాథ్ ఏ ఎస్ ఐ పాల్గొన్నారు.

## నేడు శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని దివ్య రథోత్సవం రాక

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మోత్సవాల సందర్భంగా స్వామివారి ప్రేమ ప్రవాహిని దివ్య రథోత్సవం ఈనెల 29వ తేదీ మంగళవారం గుత్తికి రానున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఈ రథం గుత్తికి చేరుకొని తాడిపత్రి రోడ్డులో ఉన్న నాగుల కట్ట వద్దనుండి కృష్ణ దేవరాయల సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, గాంధీ చౌక్ మీదుగా కర్నూలు రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, సత్రం మిట్ట దగ్గర ఉన్న మస్రో సత్రం దగ్గర ఉన్న శివాలయం వరకు బైక్ ర్యాలీ ద్వారా స్వామివారిని ఆహ్వానించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సత్రం మిట్ట శివాలయం దగ్గర నుండి మహిళలు బాలవికాస్ విద్యార్థులతో కలిసి మంగళ వాయిద్యాలతో కుంట కట్ట, జండా కట్ట, మెయిన్ బజార్ మీదుగా అమ్మవారి శాల మీదుగా పేట లోని శ్రీ బసవేశ్వర సర్కిల్ దగ్గర ఉన్న సాయిబాబా మందిరానికి చేరుకోవడం.. అక్కడినుండి అమృత టాకీస్ మీదుగా పాత మునిసిపల్ కార్యాలయం, గాంధీ చౌక్ గుండా గుంతకల్లు రోడ్డు వరకు ఊరేగింపు సాగుతుందన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.25 వేలు విరాళం అందజేత

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు పట్టణం దోని ముక్కల రోడ్డులో ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి రూ.25 వేలు విరాళం చేశారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా సోమవారం గుమ్మనూరు నారాయణస్వామి పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని నిర్వాహకులు మల్లేంపల్లి రామలింగన్న, వెంకటేష్ లు నారాయణస్వామి కోరారు. దీంతో ఆయన ఆలయానికి రూ.25 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్సన్ రాష్ట్ర కార్యదర్శి, గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అబాకస్ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు సిప్ అకాడమీ నిర్వాహకు రాలు మాలతి కిషోర్ పేర్కొన్నారు. తమ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 42 మంది విద్యార్థులలో 38 మంది విద్యార్థులు మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పోటీల్లో వివిధ విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు, మెడల్స్ పొందినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో తమ అకాడమిలో శిక్షణ పొందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందిన విద్యార్థులను ఆమె అభినందించారు.

## వైఎస్సార్ఎస్ యు ఆధ్వర్యంలో 'హాస్టల్ బాట'

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను సోమవారం వైసీపీ అనుబంధం వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ (వై ఎస్ ఎస్ యు) నాయకులు సందర్శించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులను తెలుసుకోవడానికి రాష్ట్ర కమిటీ మేరకు సోమవారం ఆ విభాగం నాయకులు ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శించారు. హాస్టళ్లలో ఉన్న వసతి సౌకర్యాలను గురించి.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా? సకాలంలో కాస్మోటిక్ చార్జీలు చెల్లిస్తున్నారా లేదా అన్న విషయమై వారు బాలికలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లో పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వారం రోజుల క్రితం దేవరకొండ ఎస్టీ గురుకుల బాలికల వసతి గృహంలో ఉదయం టిఫిన్ తిన్న 15 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. అలాగే కర్నూలు జిల్లా పాణ్యం మండలంలో రెండు రోజుల క్రితం గురుకుల బాలుర వసతి గృహంలో 25 మంది అస్వస్థత గురై ఆస్పత్రి లో చేరిన విషయం కూడా వారు గుర్తు చేశారు. ఈ సంఘటనకు కారణమైన హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తెలుసు కోవడానికి వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ (వై ఎస్సార్ ఎస్ యు) రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28, 29,30,31 తేదీల్లో హాస్టల్ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగానే సోమవారం గుంతకల్లు పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని సందర్శించామన్నారు. పక్కా భవనం లేని హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని, అలాగే హాస్టళ్ల లో కరువైన వసతి సౌకర్యాలను కల్పించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు నారప్ప, మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్, పవన్, మధు, జయ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వసుంధరదేవి జన్మదిన వేడుకలు-కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు ప్రజలు మెచ్చిన కథానాయకుడు, నందమూరి బాలకృష్ణ గెలుపుకు నియోజకవర్గం లో తిరిగి ప్రజలతో ముఖ్యంగా మహిళలతో చాలా మంచిగా మెలిగారని, పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు వసుంధర దేవి చేపట్టి పుర ప్రజలకు ఆడపడుచుగా ఆదరణ అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట ఆంజినప్ప, పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సునీత, నాగేంద్రమ్మ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, రూరల్ కన్వీనర్ రాము, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు , టీడీపీ సీనియర్ నాయకులు ఆర్.ఎమ్.ఎస్. షఫీ, భాస్కర్, అమర్ నాథ్, మంగేష్, లీగల్ అధ్యక్షుడు శివ శంకర్, దుర్గా నవీన్, రమణ, టింబర్ రాజు, టీడీపీ నాయకులు హనుమంతు, అంజి, యుగంధర్, అమీన్, భార్గవ్, శ్రీనివాసులు, రవీంద్ర, రవి, సిరివెల రవి, అన్వర్, గంగాధర్, శీనా, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు పెంచడం పట్ల ప్రిన్సిపాల్ కు అభినందనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో అడ్మిషన్లను పెంచడం పట్ల ప్రిన్సిపాల్ అనూరాధను శ్రీ సత్య సాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సయ్యద్ మౌలా అభినందించారు. సోమవారం కొత్తచెరువులో జరిగిన ఇంటర్మీడియట్ అడ్మిషన్ల సమీక్షా సమావేశంలో ఆమెను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. గత ఏడాది కళాశాలలో 333 మంది అడ్మిషన్లు పొందగా ఈ ఏడాది 366 మంది అడ్మిషన్లు పొందారని ఆయన తెలిపారు. కళాశాలలో ప్రభుత్వపరంగా అమలవుతున్న సౌకర్యాల గురించి అటు విద్యార్థినులకు ఇటు తల్లిదండ్రులకు తెలియజేయడంలో కళాశాల ప్రిన్సిపాల్ సఫలీకృతులయ్యారని ప్రశంసించారు. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లతోపాటు అధ్యాపకులపై కూడా ఉంటుందని ఆయన తెలిపారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**-నేటి నుండి దోమల నివారణకు ఆధునిక పరికరాలతో చర్యలు**

**-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. దోమల నివారణ కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతిక యంత్రాలు, స్ప్రేయర్ లను తెప్పించడం జరిగిందన్నారు. ఆయా పరికరాలను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దోమల నివారణలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకుఅధునాతన సాంకేతికత కలిగిన 15 స్ప్రేయర్లు, రెండు ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటి సహాయంతో మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లోనూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతకుముందు ఉన్న ఫాగింగ్ యంత్రాల కంటే కంటే ప్రస్తుతం కొనుగోలు చేసిన స్ప్రేయర్లు, ఫాగింగ్ యంత్రాలతో ఫాగింగ్ చేయడానికి చాలా అను కూలంగా ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు డివిజన్ లలో ఫాగింగ్ మిషన్ ఉపయోగించి దోమల బెడద లేకుండా చూస్తామని పేర్కొన్నారు. అదే విధంగా స్ప్రేయర్ల ద్వారా స్ప్రే చేయడం వల్ల కాలువలలో ఉన్న దోమల లార్వాదశలోనే ఉత్పత్తి కాకుండా చేయవచ్చని తెలిపారు. మరో 15 స్ప్రేయర్లు, రెండు ఫాగింగ్ యంత్రాలు పది రోజుల్లో వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ. శంకర్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మేస్త్రీలు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత ఎంఐఎం లెవెన్స్ జట్టు-బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో ఎంఐఎం లెవెన్స్ రహమత్ పురం జట్టు విజేతగా నిలిచింది. ఎం.హెచ్ జబీవుల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కాగా ఈ టోర్నమెంట్ లో 13 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్లో ఎంఐఎం రహమత్ పురం రం జట్టు, అందులో ఎం.ఐ.ఎం లెవెన్స్ రహమత్ పురం జట్టు విజయం, మక్కా హంటర్స్ జట్టు తలపడగా ఎంఐఎం జట్టు మూడు వికెట్లను కోల్పోయి 103 పరుగులు అనంతరం బ్యాటింగ్ చేసిన మక్కా హంటర్ జట్టు 57 పరుగులకే పరిమితమైంది. దీంతో ఎంఐఎం లెవెన్స్ రహమత్ పురం జట్టును విజేతగా నిలిచింది. టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ ట్రోఫీతో పాటు రూ. 20వేల నగదు, రన్నర్ గా నిలిచిన మక్కా హంటర్స్ జట్టుకు ట్రోఫీ, రూ.10 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రికెట్ ఆడటంలో గెలుపు, ఓటములు సాధారణమైన విషయమని, క్రీడల్లో క్రీడా స్ఫూర్తి తో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబీ, హనీఫ్, సాదిక్, అన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాశయంతో విద్యాభ్యాసం సాగించాలి

**-పేద విద్యార్థులకు మాదిరి దుస్తుల వితరణ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యార్థులు ఉన్నత ఆశయాలతో విద్యాభ్యాసం కొనసాగించి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ముదిరెడ్డిపల్లికి చెందిన రోజా సిల్క్ అధినేత డిఏ నాగరాజు సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 60 మంది పేద విద్యార్థులకు డిఏ నాగరాజు తన సతీమణి సహకారంతో మాదిరి దుస్తులను పంపిణీ చేశారు. అలాగే ఐదు మంది విద్యార్థులకు అడ్మిషన్ ఫీజులు చెల్లించారు. ప్రిన్సిపాల్ అనురాధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థినిలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలబడాలన్నారు. ఇందుకోసం కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకెళ్లి అటు కళాశాలకు ఇటు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టను తీసుకురావాలన్నారు. ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ, పేద విద్యార్థినిల విద్యాభివృద్ధి కోసం సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థినులు చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థినిల విద్యాభివృద్ధి కోసం సహకారం అందించడం పట్ల నాగరాజును కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గీత, నాగమణి, ప్రభాకర్, రాజశేఖర్, గోవిందప్ప పాల్గొన్నారు.

## తూమకుంట స్టేట్ బ్యాంకులో భారీ చోరీ

**-బ్యాంకులోకి చొరబడిన దుండగులు**
**-గ్యాస్ కట్టర్ తో స్ట్రాంగ్ రూమ్, సేఫ్టీ లాకర్లను తెరిచిన దొంగలు**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి**
**-వివరాలను గోప్యంగా ఉంచిన బ్యాంకు అధికారులు, పోలీసులు**
**-కొట్టొచ్చినట్టు కనిపించిన భద్రతా లోపం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్






హిందూపురం రూరల్ మండల పరిధిలోని పారిశ్రామిక వాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో భారీ చోరీ జరిగింది. దాదాపు రూ.30 లక్షల నుండి రూ.35 లక్షల వరకు నగదు చోరీ కాగా నగల చోరీ విషయం లెక్క తేలాల్సి ఉంది. దుండగులు ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిపివేసి, గ్యాస్ కట్టర్ లతో కిటికీ గ్రిల్స్ తొలగించి బ్యాంకు లోకి చొరబడి కోట్లు విలువైన డబ్బులను కొల్లగొట్టి చోరీలను మనం చాలా సినిమాల్లో చూశాం. అదే విధంగానే శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలోని స్టేట్ బ్యాంక్ లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బ్యాంకులో భారీ చోరీ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం బ్యాంకు సిబ్బంది తలుపులు తీసి చూడగా కాలిపోయిన వాసన రావడంతో బ్యాంకు వెనుక వైపు ఉన్న కిటికీలకు ఐరన్ రాడ్లను కట్టర్ తో తొలగించి లోపల చోరీకి పాల్పడినట్లు బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సమాచారం అందుకున్న డి.ఎస్.పి మహేష్, సీఐ అబ్దుల్ కరీం సిబ్బంది బ్యాంకు వద్దకు చేరుకున్నారు. పరిశీలన చేసిన వెంటనే సిసి ఫుటేజ్ ల ఆధారంగా క్లూస్ టీం బ్యాంకులో అణువణువు పరిశీలన చేసి, వేలిముద్రలను సేకరించారు. అయితే బ్యాంకులో ఎంత మొత్తంలో నగదు బంగారం పోయిందనే విషయాన్ని బ్యాంక్ అధికారులు పోలీసులు గోప్యంగా ఉంచారు. ఉదయం నుంచి ఖాతాదారులను ఇతర వ్యక్తులను పోలీసులు బ్యాంకు లోపలికి అనుమతించలేదు. దీంతో లోపల ఏం జరుగుతుందో తెలియక గందరగోళం నెలకొంది.

**సినీ ఫక్కీలో దోపిడీ**

దుండగులు బ్యాంకు లోపలికి ప్రవేశించారు. హిందూపురం– బెంగళూరు జాతీయ రహదారి పక్కన, పారిశ్రామిక వాడలో నిత్యం కార్మికులు సంచరించే ప్రాంతం. ఈ బ్యాంకులో దుండగులు పక్కా ప్రణాళికతోనే చోరీ చేశారని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. బ్యాంకు వెనక ఉన్న పెద్ద కిటికీ గ్రిల్స్ ను గ్యాస్ కట్టర్ సాయంతో చాకచక్యంగా తీసి లోపలికి ప్రవేశించారు. లోపలికి వెళ్లిన తర్వాత బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల వైర్లను కనబడకుండా కట్ చేశారు. స్ట్రాంగ్ రూమ్ లోకి చొరబడి లాకర్లను గ్యాస్ కట్టర్ తో తొలగించి అందులో ఉన్న నగదు తో పాటు ఖాతాదారులు రుణం కోసం కుదువ పెట్టిన బంగారం పాకెట్లను దోచుకెళ్లినట్లు సమాచారం. ఎన్ని లాకర్లు ఓపెన్ చేశారు, నగదు ఎంత పోయింది, బంగారం ఎంత ఎత్తుకెళ్లారు అన్న వివరాలను అధికారులు వెల్లడించలేదు. దీంతో బ్యాంకులో తాకట్టు పెట్టిన ఖాతాదారులు భయాందోళనలకు గురవుతున్నారు. అయితే ఈ సంఘటనపై డి.ఎస్.పి మహేష్ మాట్లాడుతూ, బ్యాంకులో చోరీ జరిగిన సమాచారం అందిన వెంటనే తమ సిబ్బందితో పాటు బ్యాంకు వద్దకు చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఈ చోరీలో దాదాపు రూ 30 నుంచి 40 లక్షలు నిలువ ఉన్నట్లు సమాచారం. బంగారం ఎంత దోచుకెళ్లారు అన్న వివరాలు వెల్లడించడానికి ఆలస్యం అవుతుందని బ్యాంక్ మేనేజర్ చెప్పారని వివరించారు. క్లూస్ టీం ఇచ్చిన నివేదిక ప్రకారం దొంగలు పట్టుబడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి దొంగలను త్వరలో పట్టుకుంటామన్నారు. అయితే గతంలోనే బ్యాంకులు పరిశీలించి, బ్యాంక్ అధికారులకు భద్రతా విషయంలో పలు సూచనలు చేశామన్నారు. కాగా బ్యాంకులో దోపిడీ జరిగిందన్న విషయం వ్యాపించడంతో బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టిన బాధితులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో బ్యాంకు వద్దకు చేరుకున్నారు.

**భద్రతలో డొల్లతనం...**

పారిశ్రామిక వాడలో దాదాపు 120 వరకు పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో వివిధ పరిశ్రమల్లో వేలాదిమంది వలస కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంకు భద్రతలో డొల్లతనం కొట్టుకొచ్చినట్లు కనిపించింది భద్రతలో డొల్లతనాన్ని ఎత్తిచూపుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకుకు కనీసం ఒక్క సెక్యూరిటీ గార్డ్ కూడా లేకపోవడం గమనార్హం.

ప్రజాభూమి



## పైడిపాలెం డ్యాంకు నీటిని విడుదల చేసిన తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం )



కొండాపురం పంప్ హౌస్ నుండి పైడిపాలెం డ్యాంకుజలవనరుల శాఖ అధికారులతో కలసి తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మోటార్ స్విచులు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను,చెక్ డ్యామ్ లను నీటితో నింపి, ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు అసంతృప్తి చెందవద్దని చెరువులను , కుంటలను కృష్ణ జలాలతో నింపుతామన్నారు. అంతకుముందుగా అధికారులతో కలిసి మోటార్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడమే వైకాపా లక్ష్యం

ప్రజాభూమి, పులివెందుల



ప్రజల దాహార్తి తీర్చడమే వైకాపా లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ అన్నారు. పులివెందుల పట్టణంలోని బేతేల్ చర్చి సమీపంలో వైకాపా నాయకుడు చిన్న వేయిస్తున్న బోరు వద్ద ఆయన టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వ హించి బోర్ బండిని స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి ల సహాయ సహకారాలతో బోర్ వేసి వాటర్ ప్లాంట్ బిగించడం జరుగుతుందన్నారు. త్రాగు, శుద్ధి నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తెలుసుకున్న వారు సొంత నిధుల తో అక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని ఆయనకు తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ పది రోజు ల్లో లోపల ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్లు చలపతి, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమ ప్రధాన కార్యదర్శిని కలిసిన దూదేకుల సంఘ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమము ముఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చిత్తూరి.ఐఏఎస్ ను సోమవారం మాజీ ఆంధ్ర ప్రదేశ్ నూర్ భాష కార్పొరేషన్ చైర్మన్ , ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఓ రసూల్ సోమవారం ఆయన కార్యా లయంలో కలిసి నూర్ భాషా దూదేకుల కులస్తుల సమస్యల మీద వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి సమస్య లను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘ కృష్ణా జిల్లా అధ్యక్షులు చిన్న మస్తాన్, కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు బాజీ , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ బుడే, ఆళ్లగడ్డ దస్తగిరి, బ్రహ్మయ్య, అనంతపురం రహీం శ్రీరాములు నూర్ భాషా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ ఇంటింటి ప్రచారం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టి ఇన్చార్జి రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంవత్సరములో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రజల్లో సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం వస్తానే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ధైర్యమా.... అధికారుల నిర్లక్ష్యమా

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న ఆదేశం మేరకు సెక్రెటరీ ఫణి రావు పోరుమామిళ్లలోని రంపాడు రోడ్డు గాండ్ల వీధి మధ్య మెయిన్ రోడ్డు డ్రైనేజీ పైపులైను సందర్శించడం జరిగినది నిర్మాణ లోపములు అంతా ఇంతగా లేవు పైపు ఇరు ప్రక్కల ఎటువంటి గోడ నిర్మించకుండా ఎటువంటి కాంక్రీట్ కడ్డీలు కూడా వేయకుండా ఇరుపక్కల



క్వాలిటీ లేని కాంక్రీట్ నింపి పైపును పూర్చడం జరిగినది. కొన్ని వందల వాహనాలు హెవీ లోడ్స్ తో ఈ రోడ్డుమీద వెళ్తూ ఉంటాయి. ఎప్పుడైనా ఈ డ్రైనేజీ కాలువ కుంగి పోవడానికి ఆస్కారం ఉంది. అయినా కాంట్రాక్టర్ తన పని తానుగా చేసుకొని పోతున్నారు క్వాలిటీ లేని రోడ్డు క్వాలిటీ లేని కాలువలు వేస్తున్నారు. వాటర్ క్యూరింగ్ కూడా సరిగా చేయడం లేదు. ఇలాగే కొనసాగితే వచ్చే తరం కూడా ఈ రోడ్డును చూడలేరు సంవత్సరాలు దేవునికేరుగు నెలలలో ఈ క్వాలిటీ రోడ్డు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఖజానాను కొల్లగొట్టకుండా రోడ్డును సరైన పద్ధతిలో నిర్మించగలరని ఆలిండియా హ్యూమన్ రైట్స్ డిమాండ్ చేశారు.

## వైకాపా, టీడీపీ నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు మానండి :పులివెందుల అభివృద్ధికి తోడ్పడండి

### పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జ్, పట్టణ అధ్యక్షుడు

ప్రజాభూమి, పులివెందుల



వైకాపా నాయకులు,టిడిపి నాయకులు, విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం మానుకొని పులివెం దుల అభివృద్ధికి తోడ్పడాలని పులివెందుల నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి , పులివెందుల పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి లుఅన్నారు. ఈ సందర్భంగా వారుసోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లా డుతూ వైకాపా టీడీపీ నాయకులు ప్రజలను భయ భ్రాంతులను చేసే విధంగా విమర్శలు ప్రతి విమర్శ లు చేసుకుంటున్నారని, పులి వెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షనిజాన్ని మానేసి ఆనందం గా ఉన్నార న్నా రు. అలాంటి పులివెందుల ప్రాంతంలో మళ్ళీ ఫ్యాక్షను మొదలుపెట్టే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేయడం చాలా బాధాకరమన్నారు. పులి వెందుల ప్రాంతంలో ఫ్యాక్షనిజం రాజారెడ్డి తోనే అంతమైందన్నారు. కన్న తండ్రిని చంపినా కూడా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షన్ ను వీడి సంతోషంగా ఉండాలని ఆయన సిద్ధాంతం అన్నా రు. పులివెందుల అభివృద్ధి పైన ఇరు పార్టీ నాయకులు మొగ్గు చూపాలన్నారు. పులివెందుల ప్రాంతంలో మెడికల్ కాలేజీ, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్య, జగనన్న కాలనీలోని ఇండ్ల సమస్య అలానే ఉందన్నారు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఓ పక్క వేంపల్లిలో మెయిన్ బజార్లో రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా న్నారు, అలాగే గండిక్షేత్రం సమీపంలో బ్రాందీ షాపు పెట్టడం ఏమిటన్నారు. ఈ బ్రాందీ షాప్ వలన భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. శ్రావణమాసం వస్తే దాదాపు 5 కిలోమీటర్ల దూరం వరకు జనాలు ఉండేవారు ఇప్పుడు ఈ బ్రాందీ షాపు ఉండడం వలన మందుబాబులు ఎక్కడ ఉంటారో అని భయాందోళనకు గురి చెందుతున్నా రన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారు తుంది అన్నారు. తెల్లవారకముందే బ్రాందీ షాపులు తెరుచుకుంటున్నా యన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల ఉపాధ్యక్షులు ఖాదర్,బిసి సెల్ పులివెందుల నియో జకవర్గ అధ్యక్షులు నాగరాజు,సాయి,వినయ్, అక్షి త్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేపట్టాలి..

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశి నాయన మండలం నాయిని పల్లె గ్రామ పొలం సర్వే నెంబరు 217 మొదలైన సర్వే నెంబర్లలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించడంతో ప్రభుత్వ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు.. స్వాధీనం చేసుకున్న భూమిని భూమిలేని నిరుపేదలకు కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్,కె.వి.పి ఎస్.జిల్లా కార్యదర్శి జకరయ్య, సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య డిమాండ్ చేశారు.. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సావిశెట్టిపల్లె ఆకుల నారాయణ పల్లె నాయన పల్లె వరికుంట్ల గ్రామాల ప్రజలతో ప్రతి కుటుంబానికి భూ పంపిణీ చేయాలని ధర్నా చేపట్టారు.. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డికి అర్జీతోపాటు భూమి లేని పేదలు అప్లికేషన్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలు సాగు చేసుకుంటున్న ఈ భూమిని కొందరు భూకబ్జాదారులు వారిని భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా ఆక్రమణకు గురిచేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం మంచిదేనని అయితే ఈ భూమిని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన బ, ా వి ు లో ని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ భూమిని ప్రజలకు పంపిణీ చేయకుండా అటవీ శాఖకు అప్పగిస్తే ఊరుకోమని హెచ్చరించారు.. అటవీ శాఖకు ఇవ్వాలంటే కొండలు తిప్పలు ఇవ్వాలని సాగుకు పనికొచ్చే భూమిని ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు.. జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి ఆ భూమిని రిజర్వ్ ఫారెస్ట్ లోకి చేర్చకుండా పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు.. పది రోజుల్లో ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకోకపోతే తాసిల్దార్ కార్యాలయం ఎదుటనే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లాకర్ లో భద్రపరిచిన ఉండిలో వచ్చిన అభరణాలు ఈవో నరసయ్య

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఎండోమెంట్ దేవస్థానానికి భక్తుల నుండి వచ్చిన బంగారు. వెండి తదితర ఆభరణాలు బ్యాంకు లాకర్ లో భద్రపరిచిన ఈవో నరసయ్య, గ్రామ పెద్దలు పోరుమామిళ్ల మండలంలోని గుర్రప్పగారిపల్లె గ్రామ సమీపంలో శ్రీ మద్దిమాను గుర్రప్ప స్వామి దేవస్థానం దేవస్థానానికి ప్రతి ఆదివారం భక్తులు భారీగా వస్తుంటారు. స్వామివారికి భక్తులు పూజలు నిర్వహించి భక్తులు తాము అనుకున్న కోరికలు తీరాయని నమ్మకంతో ముడుపులు చెల్లిస్తారు. ఈ దేవస్థానానికి సంబంధించిన ఈవో నరసయ్య. ఆధ్వర్యంలో మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 25.వ తేదీన హుండీ లోని బంగారము, వెండి, నగదును లెక్కించడం చేశారు. ఈ లెక్కింపులో గుర్రప్పగారిపల్లె గ్రామ పెద్దలు మల్లికార్జున రెడ్డి. మాజీ సర్పంచ్ కొండయ్య గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తదితరులు కలసి హుండీ లెక్కింపు చేశారు ఈ లెక్కింపులో దాదాపు18 తులాల బంగారము.14 కేజీ ల వెండి. తో పాటు 6 లక్షల రూపాయలు నగదు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. నగదును బ్యాంకు ఖాతాలో జమ చేశారు. బంగారు. వెండి. లాకర్ లేదని శని, ఆదివారం సెలవులు కాబట్టి సోమవారం బ్యాంకులో లాకర్ ఓపెన్ చేసే దేవస్థానంలో భద్రపరిచారు. ఈ ఈవో నరసయ్య మాట్లాడుతూ మీడియాలో నాపై వస్తున్న వార్తలు అవాస్తవం అని ఉండి లెక్కింపు తర్వాత వచ్చిన నగదును బ్యాంకులో జమ చేసామని ఆభరణాలు బ్యాంకు లాకర్ పెట్టేందుకు వెళ్ళగా లాకర్ పెద్దగా ఉండాలని బ్యాంకు వారు సూచించగా శనివారం ఆదివారం సెలవులు కనుక సోమవారం బ్యాంకు కి వెళ్లి లాకర్ ఓపెన్ చేసి అందులో బంగారం భద్రపరిచాపని వెండి ఆలయ బీరువాలో పెట్టి సెక్యూరిటీ పెంచామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ఎత్తిపోతల పథకం పైప్లైన్ మరమ్మతులు చేసి ఒంటిమిట్ట చెరువుకు నిరంధించండి

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కి వినతి ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు, రైతులు, భక్తులు వినతి

ప్రజా భూమి ఒంటిమిట్ట





సోమశిల వెనుక జలాల నుండి ఒంటిమిట్ట చెరువుకు నిరంధించి మండల ప్రజలను ఆదుకోవాలని శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఏర్పాటు చేసిన పైప్ లైన్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగాకడప జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రిని కలిసి టిడిపి నాయకులు రైతులు వినతి పత్రం అందజేశారు మండలంలో ఏర్పడిన నీటి ఎద్దడి రైతుల సమస్యలను వివరించారు కడప చెన్నై ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదికకు ఎదురుగా ఉన్న ప్రముఖ హోటల్ నందు ఆదివారం కలిశారు. వారికి పుష్పమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సోమశిల వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువుకు నింపేందుకు గతంలో ఏర్పాటు చేసిన పైపులైను దెబ్బ తిన్నదని, దాని మరమ్మత్తు చేపట్టాలని వారిని కోరారు. ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వారికి వినతిపత్రాన్ని అందజేశారు ఒంటిమిట్ట సమస్యలపై ఆయన చర్చించి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరాజు, రోశయ్య, మీనిగా వెంకట రమణ, చాపల రమణ, వెంకట కృష్ణారెడ్డి, బాలకృష్ణ, మోదుగుల నరసింహులు, నామాల వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, మాధవరం శీను, రామ్మూర్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటెక్ రవి నోరు తెరిస్తే మీరు వైఎస్ కుటుంబం గేట్లు కూడా దాటలేరు

### వైకాపా నాయకులువిలువలతో కూడిన రాజకీయం చేయాలి

### రాష్ట్రహజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి) నోరు తెరచి మీ జాతకాలు విప్పితే వైఎస్ కుటుంబం ఇంటి గేట్లు కూడా మీరు దాటలేరని టిడిపి రాష్ట్ర హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, రాష్ట్ర టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి నల్ల గారి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డం అమర్ లు అన్నారు.ఈ సందర్భం గా సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడుతూ వైకాపా నాయకులు బీటెక్ రవిని విమర్శించే నైతిక విలువలు లేవన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అమ్మడు పోయింది మీరు కదా అని వారు ప్రశ్నించారు. వరప్రసాద్ తో పాటు వైకాపా నాయకులకు విలువల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వరప్రసాద్ తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో కలిసి ఆనాడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదినారాయణ రెడ్డి ని కలవడం వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. ఆరు నెలల క్రిందట అవినాష్ రెడ్డిని నమ్ముకొని తాను రెండు కోట్లు నష్టపోయానని తమ తెలుగు దేశం నాయకులతో చెప్పలేదా అని వరప్రసాద్ ను వారు ప్రశ్నించారు. వైకాపా పార్టీ అవినీతి పార్టీ అని తెలుగుదేశం పార్టీ అవినీతి పార్టీ కాదని దేశమంతా తెలుసన్నారు. వైకాపా నాయకులు విలేకరుల సమావేశంలో పేకాట, మట్కా గురించి వైకాపా నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఎందుకంటే వైయస్ జగన్ ప్రభుత్వంలో జూదాన్ని ఎంతగా ప్రోత్సహించారో ప్రతి ఒక్కరికి తెలుసన్నా రు.చివరకు మట్కా డబ్బులతో బ్యానర్లు వేసుకు న్న దుస్థితి ఎవరిది అని వారు ప్రశ్నించారు. సతీష్ రెడ్డి గురించి మీకంటే తమ పార్టీ నాయకులకు ఎక్కువ తెలుసని ఆయనతో 20 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీఉన్నామన్నారు. ఆనాడు వేల్పుల ఘటనలో గన్మెన్ కాల్పులు జరిగితే సతీష్ రెడ్డి కాల్పులు జరిపాడని కేసు నమోదు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో రాంగోపాల్ రెడ్డి గెలుపు కోసం బీటెక్ రవి ఎంతో కష్టపడ్డారని, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఏజెంట్ లను కూడా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు.అందుకే పులివెందుల లో ప్రతి బూత్ ల లో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల లో మెజార్టీ వచ్చిందన్నారు. లింగాల మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో బూత్ లో ఏజెంట్గా కూర్చున్న అమర్, విశ్వనాథరెడ్డి లను పోలింగ్ బూతుల నుంచి దౌర్జన్యంగా బయటికి పంపలేదా అని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీటెక్ రవి సంఘటనా స్థలానికి చేరుకోగానే ఆయన వాహనా న్ని ధ్వంసం చేసి దాడికి ప్రయత్నించారని గుర్తు చేశారు. వైకాపా నాయకులు దాడి చేసేందుకు ప్రయత్నించలేదా అని వారన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు విలువలతో కూడిన రాజకీయా లు చేయాలని, వైకాపా నాయకుల చిట్టా అంతా తమ వద్ద ఉందని తాము నోరు తెరిస్తే వైకాపా నాయకులను వైఎస్ కుటుంబ సభ్యులు ఇంటి వద్దకు కూడా పోలేరన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## విద్యార్థులకు పాఠశాల భవనం కావాలి
## మున్సిపల్ కార్యాలయం ముట్టడించిన విద్యార్థులు తల్లిదండ్రులు






ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణ పరిధిలోని సుందరయ్య కాలనీ నందు, పాఠశాల భవనం లేక సుమారు 70 మంది విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాల భవనం నిర్మించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో గ్రామ ప్రజలు మున్సిపల్ కార్యాలయం నందు ధర్నాకు దిగారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం లోని కలుజువ్వాలపాడు పంచాయితీ లో గల నవోదయ స్కూల్ సమీపంలో గల అడవిలో యువకుడు అనుమానస్పద స్థితిలో మృతిచెందారు సమాచారం తెలుసుకున్న ఏ ఎస్ ఐ నాగలక్ష్మి తమ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు,పోస్ట్ మార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మండలం లోని రాగసముద్రం గ్రామానికి చెందిన బి విష్ణువర్ధన్ వయస్సు 35 సంవత్సరాలు గా తెలిపారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 45 వినతులు. కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి,



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 21 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల విభజనపై అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం


ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజ నపై తాసిల్దార్ నజీర్ అహ్మద్ అన్ని పార్టీ నాయకు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 మంది ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి రెండు పోలింగ్ కేంద్రాలుగా విభజన చేయడం జరుగుతుం దన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల తనిఖీలలో భాగంగా పాత భవనాలను గుర్తించామని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భవనాల మార్పు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఒక పోలింగ్ బూత్ లో ఉన్న ఓటర్లను మరొక పోలింగ్ బూత్ లోకి ఓటు వేసేందుకు బదిలీ చేశారని, అలా కాకుం డా ఏ బూత్ లో ఉన్న ఓటర్లను ఆ బూత్ లలోనే ఓటు వేసే విధంగా చూడాలని రాజకీయ పార్టీలు నాయకులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంద ని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్ట డం జరిగిందని జనవరి ఒకటో తేదీ నాటికి ఓటర్ల జాబితా విడుదల చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకట్ రెడ్డి,ఆర్ ఐ షాకీర్ వల్లి, అన్ని పార్టీల నాయకులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగల చవితి వేడుకలు: పుట్టల వద్ద బారులు తీరిన మహిళలు


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో నాగల చవితి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే తలంట స్నానాలు చేసి ఉపవా సంతో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నాగుల కట్ట వద్ద నాగదేవతలకు పూజలు నిర్వహించారు. అనంత రం పుట్టలో పాలు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బియ్యం పిండి, నువ్వుల పిండితో చేసిన వంటకాలను నాగల కట్ట వద్ద నాగదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. చవితి రోజుల్లో పుట్టలో పాలు పోయడం వలన సర్ప దోషాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి మార్కాపురం నియోజకవర్గం లోని గతంలో హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులుఅందజేశారు. సహాయం అందుకున్న వారిలో తర్లుపాడు మండలం1. చల్లా శ్రీనివాసులు మేకల వారి పల్లి కి 1,03,079 రూపాయలు. పొదిలి మండలం1. పులి బాల నాగిరెడ్డి అన్నవరగారికి 40,000 రూపాయలు. 2. షేక్ ఇమ్రాన్ భాష ఏలూరు60,227రూపాయలు. 3.రాయపాటి రాజేంద్రకుమార్ ఉప్పలపాడు.కి 1,20,000 రూపాయలు. 4. ఉలవ నరసింహారావు ఉప్పలపాడు.కి 55,300 రూపాయలు

## పిజిఆర్ఎస్ లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.

ప్రజాభూమి,తిరుపతి,




రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదుర ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్‌మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. మొత్తం 260 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో కొటాల, ఎంపేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్..!

ప్రజా భూమి, చంద్రగిరి:




టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం చంద్రగిరి మండలంలోని కొటాల పిహెచ్ సి, శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు..-జులై 29న భాకరాపేట, ఎర్రావారిపాళెం..-జులై 31న యల్లమంద, నెరబైలు..స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కొటాల వైద్యాధికారులు డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ జి.రాజ్ కుమార్, ఎంపేడు వైద్యాధికారులు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్ రంజిత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, ఎంపిటిసి మధు, స్థానిక నాయకులు ఎస్.సుధ, పి.మల్లిక, ఎం.హేమశేఖర్, విష్ణు, మునిశేఖర్, ఎంపిహెచ్ఈవో ఈశ్వరయ్య, సిహెచ్ఓలు వెంకటమ్మ, చంద్రభాను, పిహెచ్ఎన్ చింతామణి, ఎంపిహెచ్ఎస్ జి.వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్ హెచ్ పిలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులచవితి పర్వదినం ఘనంగా జరుపుకున్న భక్తులు


ప్రజాభూమి, వేంపల్లె



సోమవారం నాడు నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె పట్టణం కడప రోడ్డులోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకోవడం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన పరిసర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. కొంతమంది వ్రతం తీసుకుని ఉపవాసంతో పూజలు నిర్వహించగా, మరికొంతమంది నాగదేవతలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. భక్తుల సందర్శనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించారు. నాగులచవితి సందర్భంగా జరిగే ఈ పూజల ద్వారా కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం నెలకొంటుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ అర్చకులు శేషగిరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చరిత్ర సబ్జెక్ట్ నిపుణుల కమిటీలో సభ్యులుగా డాక్టర్ బాలకొండ గంగాధర్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత విద్య అనంతరం విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలన్న ఆశయంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించిన నూతన విద్యా విధానం 2021 మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుట ప్రారంభించింది. దీనిలో భాగంగా వివిధ శాఖలకు నిపుణులు కమిటీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో నూతన పాఠ్య ప్రణాళికలను ఏర్పాటు చేస్తూ ఉంది. అందులో భాగంగా వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా అవకాశం దక్కించుకున్నారు. ఈనెల 25వ తారీకు నుంచి 27వ తారీకు వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాశాఖ చైర్మన్ మధు మూర్తి పర్యవేక్షణలో డిగ్రీ మూడు సంవత్సరముల మేజర్ మరియు మైనర్ సబ్జెక్టుల సంబంధించి పాఠ్య ప్రణాళికను తయారు చేయడం ప్రారంభించారు. నూతన పాఠ్య ప్రణాళికలో ఒకవైపు ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక చరిత్రలతో పాటు భారతదేశ చరిత్రను కూడా సంపూర్ణంగా ఇందులో చేర్చడం జరిగిందని వారు తెలిపారు. దానితోపాటు డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పర్యాటక రంగం, పర్యాటక గైడెన్స్, మ్యూజియం, జర్నలిజం లాంటి కోర్సులను కూడా ఈ పాఠ్య ప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బహుళ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

## భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకుందాం

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పారిశ్రామిక, శాస్త్ర, సాంకేతిక విప్లవముల ఆధారంగా అంతరించిపోతున్న సహజ వనరులను కాపాడుకోవడానికి, ఉత్తమ పద్ధతులను గురించి అవగాహన పెంచటానికి, ప్రతి సంవత్సరం ప్రకృతి పరిరక్షణ దినోత్సవంను జరుపుకుంటామని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి తెలియచేశారు. అనంతరం కళాశాలలో వృక్షశాస్త్ర విభాగాధిపతిగా పనిచేయుచున్న డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రకృతి యొక్క సార్వభౌమత్వాన్ని ఫలితంగా మానవాళికి జరిగే మేలులను వివరిస్తూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను, విభిన్న ఉదాహరణల ద్వారా వివరించారు. అనంతరం డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ విద్యార్థినీ, విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, జి. ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కాపురం నుండి ఏపీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం 09-08-2025వ తేదీన శనివారం రోజున రామేశ్వరం టూర్కుబస్సుబయలు దేరుతున్నది. కావున ప్రయాణికులకు మార్కాపురం బస్టాండ్ లో టికెట్స్ అడ్వాన్స్ గా ఇచ్చుచున్నారు,7రోజుల యాత్ర రెండు పూటలా టిఫిన్, ఒక పూట భోజనం, రోజుకు 2 లీటర్ల మంచి నీరు ఇవ్వబడును,23-07-2025వ తేదీన బస్ క్యాన్సల్ అయినది, కావున 09-08-2025వ తేదీన బస్సు బయలుదేరుచున్నది, సందర్శించు ప్రదేశములు: 1. కాణిపాకం 2. తిరుత్తణి 3. కంచి 4. శ్రీరంగం 5.జంబుకేశ్వరం 6.మధురై 7. కన్యాకుమారి 8.తిరుచందూరు 9.రామేశ్వరం 10. త్రిపుర గుండం 11. అరుణాచలం గిరిప్రదక్షిణ టిక్కెట్టు ఒకటికి 7500/- గమనించగలరు. మిగతా వివరములకు ఏపీఎస్ఆర్టీసీ వారిని సంప్రదించగలరు

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
### -నారాయణ పాఠశాలలో స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని నారాయణ పాఠశాలల జిల్లా అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ రాజేష్ పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ఎన్నికలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ స్కూల్ క్యాబినెట్ ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు ధైర్యంతో ముందుకెళ్లి విజయం సాధించాలన్నారు. మంచి లక్షణాలు ఉన్న నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావడంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి నవీన్, అకాడమిక్ డీన్ పరమేష్, వైస్ ప్రిన్సిపాల్ సువర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677